

VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No: H. 203

విశాలాంధ్ర

702667

సంపుటి 17, సంచిక 197] విజయవాడ 28—10—1967 శనివారం [6 పేజీలు 12 పై.

కండ్లకు రక్షణ కలిగించి వారి అందమును ఇనుమడింపచేయును

దర్బార్ కాటుక

(రిజిస్టర్డ్)

తయారీదారులు. రాంబీర్ & కో., బొంబాయి - 4.

దర్బార్ గంధం, కుంకుమ తయారు చేయువారు

బ్యాంకులపైసామాజికఅజమాయిషీ కేవలంరాజకీయబూటకం

జాతీయకరణఒక్కటే తరణోపాయమనికమ్యూనిస్టునాయకుడు శ్రీభూపేష్‌గుప్తాఉద్ఘాటన

ఈ విషయంలో కేంద్ర మంత్రివర్గం, కాంగ్రెస్ కార్యవర్గం తమ దశసూత్ర పథకానికి తిలోదకాలిస్తున్నవని విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 26

బ్యాంకులపై గుత్త పెట్టుబడిదారుల ప్రాబల్యం పెరిగిపోయిన దృష్ట్యా నేడు వాటిని జాతీయంచేయడం ఒక్కటే దేశానికి తరుణోపాయమని, బ్యాంకులపై సామాజిక అజమాయిషీ నెలకొల్పుతామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాట కేవలం రాజకీయ బూటకమని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త నేడు నిశితంగా విమర్శించారు.

బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు గురించి, కేంద్ర మంత్రివర్గం, కాంగ్రెస్ కార్యవర్గం, ఒక్క ముక్కయినా చెప్పలేకపోయాయనీ తమ దశసూత్ర పథకానికి తామే ద్రోహం చేయడానికి సిద్ధపడ్డాయనీ శ్రీ భూపేష్‌గుప్త అన్నారు.

భారతదేశంలోని బ్యాంకు పరిశ్రమపై ఇటీవల నలుగురు ఆర్థిక ప్రముఖులు చేసిన అధ్యయనం, ప్రయివేటు బ్యాంకింగ్ పద్ధతిలో గుత్తపెట్టుబడిదారుల ప్రాబల్యం అధికంగా వున్నదని చెప్పి "గట్టి తీర్పు" అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా నేడిక్కడన్నారు.

శ్రీ భూపేష్‌గుప్తా నేడిక్కడొక ప్రకటన యిస్తూ యింకా యిలా అన్నారు:

అభ్యుదయ భావాలగల వారెవరైనా అధ్యయన బృందపరిశీలన మీద బ్యాంకులను జాతీయకరణను ఆమోదించాల్సి వుంటుంది. అయితే దక్కు రింది: బడా పెట్టుబడిదారుల ప్రయోజనం రక్షించాలనే ఆతురతతప్ప, మరో యావ లేని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం యిందుకు ప్రయత్నించుతుందని భావించ లేము. ఇక ఎ.ఐ.సి.సి యేమి చేస్తుందో చూడాలి. కేంద్ర మంత్రివర్గం కాంగ్రెస్ కార్యవర్గమూ, రెండూ తమ స్వంతమైన దశసూత్ర పథకానికి ద్రోహం చేయడానికి సిద్ధపడ్డాయి. బ్యాంకులను జాతీయ చేయాలన్న, రాజభరణాల రద్దు చేయాలన్నం జాతీయ డిమాండ్‌లను గురించి ఒక్కముక్క చెప్పలేకపోయాయి. బ్యాంకులపై సామాజిక అజమాయిషీ రాజకీయ బూటకంతప్ప వేరేమీకాదు."

భారత కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ

పాట్నాలోడిసెంబర్ 7నుండి 15వరకు

న్యూఢిల్లీ, అక్టోబరు 26

భారత కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ 1968 పిబ్రవరి మాసంలో 7 నుండి 15 వ తేదీ వరకు బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో జరుగుతుంది.

నెల్లిండియ ఆఫీసు వారంతో న్యూఢిల్లీలో సమావేశమైన భారతకమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం యీ తేదీలను నిర్ణయించింది

నవంబర్ 27 నుండి డిసెంబరు 4 వరకు జరిగే జాతీయ సమితి సమావేశంలో పార్టీ మహాసభకు సంబంధించిన పత్రాలకు తుది రూపంయిస్తారు. ఈ పత్రాలను తయారు చేయటానికి జాతీయ సమితి నియమించిన ఉపసంఘాలు అన్నదే వని ప్రారంభించాయి. న్యూఢిల్లీలో ఈ ఉపసంఘాలు అక్టోబరు 19 నుండి సమావేశాలు జరుపుతున్నాయి.

అక్టోబర్ 26 నుండి 30 వరకు న్యూఢిల్లీలో కేంద్ర కార్యవర్గం సమావేశం జరుగుతుంది.

సింగరేణి సమ్మె 8 వ రోజు కొనసాగింపు

దీర్ఘకాలిక సమ్మెకు సన్నద్ధం కమ్మని కార్యాచరణ సమితి పిలుపు

హైదరాబాద్, అక్టోబరు 27

వేతన కమిషన్ సిఫారసులకు అనుగుణంగా జరపాలని ప్రారంభించిన సింగరేణి గని కార్మికుల సమ్మె 8 వ రోజు. నేడు కూడా జయప్రదంగా సాగింది.

ఒక్కడుకూడా పనులలోకి వెళ్ళలేదని యిక్కడి కంపెనీ వార్తలన్నిటి తెలుస్తోంది.

విన్న డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ అధ్యక్షతన కొత్తగూడెం లో జరిగిన 14 వేల మంది కార్మికులవర సమ్మెను కొనసాగించాలని నిర్ణయించింది.

సమిష్టి కార్యాచరణ కమిటీ నాయకులు శ్రీ యుతులు కొమరయ్య, శ్రీ వి. వి. రావన్, రామిరెడ్డి, రాజేశ్వరరావు, వరిప్, నారాయణ రెడ్డి ప్రభృతులు హైదరాబాద్‌లో జరిగిన సంయు

(మిగతా 2వ పేజీలో)

3 నెలలుగా జీతాలు లేని కృష్ణాజిల్లా టీచర్లు

బందరు, అక్టోబరు 27

కృష్ణాజిల్లాలోని ఎయిడెడ్ స్కూల్ టీచర్లకు గత మూడు నెలలుగా జీతాలు యివ్వలేదు.

రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇందుకు ధనం సంబంధాలు కాలేదని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. వెంటనే తమ దయనీయ స్థితిని గమనించి జీతాలు యివ్వాలని టీచర్లు కోరుతున్నారు.

నిర్మాణ సమస్యలపై మార్క్సిస్టులచర్చలు

కాలికట్‌లో ప్రధాన పాత్రవహించే సూచన

కాలికట్, అక్టోబరు 27

పార్టీ నిర్మాణ సమస్యలపై రేపటి నుండి యిక్కడ జరిగే మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ చర్చించుతుంది.

కేరళ, బెంగాల్ రాష్ట్రాల్లో పార్టీలో చురుగ్గా వుంటున్న "ఉగ్రవాద" శక్తుల గురించి ప్రధానంగా చర్చ జరుగుతుంది.

పొలిట్‌బ్యూరో ఈ విషయమై ఒక సుదీర్ఘ పత్రం రూపొందించి కేంద్రకమిటీ సభ్యులకు అందజేసింది. ఆ పత్రం ఆధారంగా కేంద్రకమిటీలో చర్చలు జరుగుతాయని శ్రీ రణదివే చెప్పారు.

నిర్మాణ విషయంలో పాటించవలసిన కొన్ని సూత్రాలను కేంద్ర కమిటీ రూపొందించుతుందని ఆయన అన్నారు. కలకత్తా సమావేశం అనంతరం నిర్మాణ సమస్యలగురించి పార్టీలో చర్చించటం ఇదే మొదటి దఫా అని అన్నారు.

ఉగ్రవాదులను బెంగాల్ పార్టీలో మెజారిటీ వుంటే జరుపుకి పోవలసిన అవసరం లేదని అన్నారు.

ఉత్తర ప్రదేశ్ సాధ్య కార్యదర్శి పార్టీకి రాజీనామా యివ్వలేదని చెప్పారు.

కూలిదండుకు విశ్వవిద్యాలయ క్షేత్ర కార్మికులు

హైదరాబాద్, అక్టోబరు 27

దీపావళి మాసంలో, రాష్ట్ర శాసన సభకు రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం తలపెట్టిన కూలిదండులో వ్యవసాయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీలో వ్యవసాయ క్షేత్ర కార్మికులు 2 వేలమంది పాల్గొనారని. నేడు జరిగిన సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

వ్యవసాయ క్షేత్ర కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. రారిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శాసనసభ్యులు శ్రీ ముద్దంమొహియుద్దిన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోటల కార్మికసంఘ కార్యదర్శి శ్రీ జి. సింహారెడ్డి ప్రసంగించారు.

ఖమ్మం జిల్లాలో హైస్కూల్ విద్యార్థుల సమ్మె

ఫీజుల హెచ్చింపుకు నిరసనగా

కొత్తగూడెం, అక్టోబరు 27

ట్యూషన్ ఫీజుల హెచ్చింపుకు నిరసనగా మధిర తాలూకాలో ప్రారంభమైన జిల్లాపరిషత్ హైస్కూళ్ళ విద్యార్థుల సమ్మె ఖమ్మం జిల్లా అంతటికీ వ్యాపించింది. మధిరలో 5 రోజులుగా సమ్మె జరుగుతోంది.

కొత్తగూడెం, హైస్కూళ్ళలో ఈరోజు సమ్మె ప్రారంభం అయ్యింది. జిల్లాలోని ముఖ్య కేంద్రాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలను మూయించటానికికుయత్నం

రాష్ట్ర సహకార చక్కెర మిల్లుల సంఘం డైరెక్టర్ల సమావేశం కుత్సిత సిఫారసు

హైదరాబాద్, అక్టోబరు 27

1967-68 సీజన్‌లో రాష్ట్రంలోని సహకార సంచదార మిల్లులను మూత బెట్టవలసిందిగా సలహా యివ్వాలని ఆంధ్రప్రదేశ్ సహకార సంచదార ఫ్యాక్టరీల సమాఖ్య డైరెక్టర్లు నిర్ణయించారు

ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, సహకార ఫ్యాక్టరీల జాతీయ సమాఖ్యకు ముందుగా తెలియజేయవలసిందిగా ఫ్యాక్టరీల మేనేజింగ్ డైరెక్టర్లకు సూచించాలని నిశ్చయించారు.

చెరకు కావలసినంత స్థిరంగా దొరకక పోవటం, బెల్లం వండడానికి రైతులు హెచ్చు ధరకు చెరకును అమ్ముకోవటం, ఉత్పత్తియిన సంచదారలో 40 శాతం బహిరంగ మార్కెట్టులో అమ్ముకునే విధముగా ఆస్తిర పరిస్థితి వుండటం, ఈ సలహాకు కారణంగా చెప్పారన్నారు.

10 పైసల సాంప్ 3 రూపాయలు

తిరువన్నెకోర్, అక్టోబరు 27

ఇటీవల తపాలా సాంపు గురించిన కలకత్తాలో గ్రామాల్లో 10 పైసల రివిన్యూ సాంప్ రు. 1½ నుండి 3 రూపాయల వరకు అమ్ముతున్నారని ఏ. యస్. ఏ. నాయకుడు శ్రీ ఎస్ ద్వివేది నేడిక్కడ తెలిపారు

కూలిరోయిన ఇండ్ల మరమ్మతులకోసం ప్రభుత్వం ఇచ్చే రు 30 గ్రాంట్లు తీసుకునే వారు 10 పైసల స్టాంప్ అంటించి రశీదు ఇవ్వవలసి రావటంతో గ్రామస్థుల్లో స్టాంపులకు తీవ్ర కొరత ఏర్పడింది. ప్రభుత్వ గ్రాంటును పంచే అధికారులే స్టాంప్‌లను యిచ్చేటట్లు చూడాలని శ్రీ ద్వివేది రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.

పశ్చిమాసియాకు రాష్ట్ర వాణిజ్య ప్రతినిధి వర్గం

హైదరాబాద్, అక్టోబరు 27

పశ్చిమాసియా దేశాలలో భారతదేశ వస్తువుల అమ్మకాన్ని పెంచడానికి ఒక ప్రత్యేక ప్రతినిధివర్గాన్ని పంపాలని రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్యశాఖ తలపెట్టింది.

పిగరెట్లు గాజులు, తివాసీలు వగైరా వస్తువులు అమ్ముకానికి పశ్చిమాసియా మార్కెట్‌లో నుంచి అవకాశాలు గలవని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం 50 కోట్ల వరకు విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించుతున్నది. దీనిని రెట్టింపుకన్నా 100 కోట్లకు పెంచ వచ్చునని అన్నారు.

ప్రతినిధివర్గం కేవలం మార్కెట్టు పరిస్థితి గురించి ఎరిగిరావటమేగాక, అక్కడ అమ్మకాలకు సారధ్యం వహించుతుంది.

పాతికేయుల వేజ్ బోర్డు సిఫారసులు

ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

స్వల్ప సవరణతో పాత్రికేయుల వేజ్ బోర్డు సిఫారసులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

ప్రభుత్వం చేసిన సవరణలవల్ల, కమిటీ సిఫారసులలో గుణాత్మకమయిన మార్పు ఏదీ రాదని కార్మిక శాఖ ప్రకటించింది.

ఒకటి రెండు మూడు తరగతుల వార్తా పత్రికలు ఏజెన్సీలు పత్రికారంగ సమయంలో బోర్డు సిఫారసులు 1967 జనవరినుంచి, మిగిలిన తరగతి పత్రికలు, సంస్థల విషయంలో జూన్‌నుండి అమలులోకి వస్తాయి.

అమెరికాలో భారత రాయబారిగా అలియావార్ జంగ్

న్యూఢిల్లీ అక్టోబరు 27

అమెరికాలో భారత రాయబారిగా అలియావార్ జంగ్‌ను నియమించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం తెలుస్తోంది.

ఈ సమావేశానికి ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కమలాపతి త్రిపాఠి, పార్లమెంటు సభ్యులు శ్రీ సత్యనారాయణ సింగ్, రాష్ట్ర మంత్రి శ్రీ జార్జిరెడ్డి, రాష్ట్ర కిసాన్ సభ కార్యదర్శి శ్రీ ఎ. పి. తివారీ పాల్గొంటున్నారు.

సోవియట్‌లో విప్లవ దినోత్సవ సన్నాహ సంరంభం

శ్రీ మసూద్ అలీఖాన్

[విశాలాంధ్ర మాస్కో విలేకరి]

మాస్కో, అక్టోబరు 26

రష్యన్ విప్లవం వజ్రోత్సవాలకు సోవియట్ దేశం నలుమూలలా విపులంగా సన్నాహాలు జరుగుతున్నవి. ఈ ఉత్సవాలను అపూర్వమైనవిగా జరిపేందుకు సర్వత్రా ఏర్పాట్లు వేగంగా పూర్తిచేస్తున్నారు. సోవియట్ దేశ ప్రజలు తాము వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని ఈ ఉత్సవాల సందర్భంగా ప్రదర్శిస్తారు.

రాజధాని మాస్కోలోనూ, సుదూర ప్రాంతాల్లోని సోవియట్ పట్టణాల్లో కూడా అప్పుడే ఉత్సవాలంకరణకు ప్రారంభమయ్యాయి. సర్వత్రా పండుగ వాతావరణం గోచరిస్తున్నది. నివాస గృహాలను, వీధులను నేత్రపర్వంగా అలంకరిస్తున్నారు. విద్యుద్దీపాలంకరణలూ, బొమ్మల ప్రదర్శనలూ భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

మాస్కోలోని "పెవెస్నుహెలెన్" అనే ఒక పెద్ద బోజన మందిరం పైన నిర్మించిన, ప్రపంచం అంతటిలోకీ ఎత్తైన 537మీటర్లఎత్తుగల టెలివిజన్ టవర్ ఈ ఉత్సవ సంవత్సరం కానుకగా ప్రసారాలు ప్రారంభించింది. ఈ టవర్‌లో భాగంగా నిర్మించబడిన "పరిభ్రమణ అంతస్తు"ను మరి కొద్దిరోజుల్లో ప్రారంభించబోతున్నారు. 70 వేల మిలియన్ల ఎలక్ట్రాన్ ఓల్టుల శక్తిగల విద్యుద్యంత్రం సాయంతో ఈ అంతస్తు తిరుగుతూ వుంటుంది.

ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని దేశం అంతటా పట్టణాల్లోనూ, పల్లె ప్రాంతాల్లో గూడా కార్మికులు, రైతులు, యితర వృత్తులవారూ అధికోత్పత్తి నూతన లక్ష్యాలను సాధించడం కోసం ప్రయత్నిస్తున్నారు.

అన్ని తరగతుల ప్రజలూ ఉత్సవ వేడుకలకు సన్నాహాలు చేసుకుంటున్నారు. తమ కుటుంబ సమేతంగానూ. బంధు మిత్రులతోనూ బహుమానాలు కొనేవారితో నగర వీధులు కిటకిట లాడుతున్నవి.

లెనిన్‌గ్రాడ్‌లో శాంతి ఉత్సవం

అక్టోబరు విప్లవానంతరం సోవియట్ ప్రభుత్వం జారీ చేసిన శాంతి డిక్రీను సంస్మరిస్తూ, లెనిన్‌గ్రాడ్ నగరంలో సోవియట్ శాంతిసంఘం ప్రత్యేక ఉత్సవం ఏర్పాటు చేస్తున్నది. సోవియట్ కార్మిక సంఘాల కేంద్ర సంస్థ కూడా లెనిన్‌గ్రాడ్‌లోనే మరో పెద్ద ఉత్సవం జరుపుతుంది. ఈ ఉత్సవములో భాగంగా జరిగే అంతర్జాతీయ సభకు అనేక దేశాల కార్మిక, శాంతి ఉద్యమాల నాయకులను ఆహ్వానించారు.

దేశదేశాలనుండి వచ్చే యీ అతిథులంతా నవంబర్ 3 వ తేదీన మాస్కోకు చేరుకుంటారు. ఆ రోజున యిక్కడ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సుప్రీం సోవియట్ రష్యన్ ఫెడరేషన్ సంయుక్త సమావేశం వుంటుంది.

అదేరోజున మాస్కోలో గొప్ప పౌరసభ జరుగుతుంది. 7 వ తేదీన ఎర్రచౌక్‌లో భారీ సైనిక విన్యాసం వుంటుంది.

ప్రపంచంలోని అనేక దేశాలనుండి సోవియట్ పార్టీల నాయకులు, ప్రతినిధివర్గాలను, సోవియట్ ప్రభుత్వం యీ ఉత్సవాలకు ఆహ్వానించింది.

ఈ ఉత్సవాల సందర్భంగానే మాస్కోలో కొత్తగా లెనిన్ స్మారక చిహ్నాన్ని గూడా ఆవిష్కరించబోతున్నారు.

ఈజిప్టు సూనెశుద్ధి కర్మాగారంలో మంటల ఆర్పివేత

కైరో, అక్టోబరు 27

ఇస్మాయిల్ ఫరంగి కాల్పుల మూలంగా సూయెజ్ పట్టణంలోని సూనె శుద్ధి కర్మాగారంలో చెలరేగిన మంటలను ఈ రోజు పూర్తిగా ఆర్పివేసినట్లు దమాం ఆర్పుగళ్ళాయి

ఇస్మాయిల్ దిస్ప్రాయిరేను ముందిన తర్వాత ఈ శుద్ధి కర్మాగారంపై కాల్పులు జరగవచ్చునని సూయెజ్ గవర్నర్ భావించి ఫ్యాక్టరీలోని కార్మికులను త్వరగా తరలించడం వలనింతగా ఉత్పత్తులు లుప్తమైనవి. ఇస్మాయిల్ కాల్పులు జరిగేలోగా ఆ ప్రాంతాలేవి

ఒక నిర్ణయంగా మిగతా అన్ని రంగాలు సుంటున్న ఆర్థికేయుడికోసం

అమెరికా సాంస్కృతిక కేంద్రం ముందు విద్యార్థుల ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబరు

అక్టోబరు 28 వ తేదీ సాయంత్రం అమెరికా సాంస్కృతిక కేంద్రం ముందు వియత్నాం సంఘీభావ విద్యార్థి కమిటీ ఆధ్వర్యాన ప్రదర్శన జరుగుతుంది.

బలంగా ఉత్తర్వులు లుప్తమైనవి. ఇస్మాయిల్ కాల్పులు జరిగేలోగా ఆ ప్రాంతాలేవి

ఒక నిర్ణయంగా మిగతా అన్ని రంగాలు సుంటున్న ఆర్థికేయుడికోసం

ఆదివారం సంచికలో

— భారత కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ సన్నాహాలు "పార్టీ నియమాలు, నైతిక ప్రమాణాలు" ప్రత్యేక వ్యాసం

— అక్టోబరు విప్లవం - అంతర్జాతీయ దీపంపై దాని ప్రభావం భగత్‌సింగ్ అసువదుడు విజయకుమార్ సిన్హా ప్రత్యేక వ్యాసం

— రైలు ఇంజన్ కథ - చిన్నారులకోసం వ్యాసావళి మసూనా గేయం.....

— సినిమా పుటలో పాఠకుల ప్రశ్నలకు సంగీత దర్శకుడు శ్రీ సంగ్యాల జవాబులు

— సీరియల్ నవల, గేయాలు, గ్రంథ సమీక్ష వగైరా

బ్యాంకుల జాతీయకరణకు కాంగ్రెస్ కార్యవర్గ విముఖత

సామాజిక అజమాయిషీ చాలునని నిర్ణయం

జలంధర్, అక్టోబరు 27

బ్యాంకులపై సమాజిక అజమాయిషీని నెలకొల్పాలనే కేంద్ర ప్రభుత్వ పథకాన్ని కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గం ఆమోదించిందని ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పత్రికలవారికి చెప్పారు. సమాజిక కంట్రోలు అంటే ప్రస్తుతానికి జాతీయకరణ అని అర్థంకాదని ఆయన వివరించారు.

ప్రధానిఇందిరాగాంధి డిప్యూటీ ప్రధాని మొరార్జీదేశాయి రేపు ఎ. ఐ. సి. సి ముందు దశసూత్ర పథకంపై సాధారణ ప్రకటనలు చేస్తారని. ముఖ్యంగా బ్యాంకులపై సామాజిక అజమాయిషీ. సాధారణ భీమావ్యాపారం జాతీయకరణ గురించి ప్రభుత్వ వైఖరిని వివరిస్తారని అన్నారు

సాధారణ భీమా వ్యాపారాన్ని జాతీయం చేయాలని కేంద్ర ప్రభుత్వం సూత్ర ప్రాయంగా ఆమోదించింది. అయితే ఈ విధ్యాన్ని సమర్థవంతంగా, ఎక్కువ ప్రయోజనకరంగా ఎలా అమలు జరపాలనే విషయమై పరిశీలించాలి అన్నారు.

మాజీరాజాలిచ్చే రాజభరణాలు, ప్రత్యేక సౌకర్యాల విషయమై వారితో హోంమంత్రి చవాన్ చర్చలు జరుపుతారని సిద్ధికంగా వాటిని సమలుకునేటట్లు రాజాలను ఒప్పించాలని యత్నిస్తారని అన్నారు.

రుణాలు, పెట్టుబడిదారుల విధానాన్ని నిర్ణయించటానికి, "జాతీయ పెట్టుబడుల సమితిని నెలకొల్పాలని భావిస్తున్నానని ఆర్థికమంత్రి అన్నారు. ఏ రంగానికి ఎంత రాశి పెట్టుబడులు మంజూరు చేయాలో ఈ సమితి నిర్ణయించుతుందని మొరార్జీ అన్నారు.

ఆర్థిక మంత్రి చెబుతున్న తర్కంవల్ల వనగూడే ప్రయోజనం ఎంత వుంటుందని. శ్రీ ప్రహ్మానందరెడ్డి, శ్రీ వి. బి. గుప్తా శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రభృతులు ప్రశ్నించారు.

శ్రీ దేశాయి "సమాజిక కంట్రోలు" పథకాన్ని కార్యవర్గం ఆమోదించింది.

బ్యాంకుల్ని జాతీయం చేయాలని, రాజభరణాలను రద్దు చేయాలని శ్రీ కె. డి. మాలవియా గట్టిగా కోరగా, ఎస్. కె పాటిల్ అంతగట్టిగా వ్యతిరేకించారు.

"బ్యాంకుల జాతీయకరణ" ప్రతిపాదన లేవదీస్తారా అని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్తూ "ఆర్థికమంత్రి పథకం వల్ల ప్రయోజనం లేకపోతే జాతీయకరణ తరువు మీగతా చర్యలను తీసుకోవచ్చునని అన్నారు.

రాజభరణాలను, రాయితీలను రద్దు చేయడానికి రాజ్యాంగసవరణ, చట్టసవరణ అవసరమని ఆయన అన్నారు. పెట్టుబడి విధానాన్ని నిషేధించేదని హోం మంత్రి కార్యవర్గ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తోంది.

మాజీ రాజులకు యిచ్చే రాయితీలరద్దుపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ రాజభరణాలను రద్దుచేసే విషయంలో మాకీరాజుల సంప్రదింపులు జరిపి వారిఅభిప్రాయాలను సేకరించాలని కార్యవర్గం అభిప్రాయపడినట్లు సాదిక్ అలీ కొన్ని ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

1975 సంవత్సరం నాటికి ప్రజల కనీస అవసరాలను తీర్చడం కష్టమనీ, కాని, ఆ లోపటికి ప్రతిఒక్కరికీ తాగటానికి నీళ్ళు నివేశన స్థలాలు సమకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ కార్యవర్గం అభిప్రాయపడినట్లు తెలియజేశారు.

బ్యాంకుల సామాజిక అజమాయిషీ విధానానికి ప్రభుత్వం ఆమోదించిందని ప్రధాని ఇందిరాగాంధీ ఉపప్రధాని మొరార్జీదేశాయి కార్యవర్గ సమావేశంలో తెలియ జేశారు. సామాజిక అజమాయిషీకి చెందినవిధానాన్ని పరిశీలించడానికి ఎ.ఐ.సి.సి సమావేశం ఇరవైఆరుగురితో ఉపసంఘాన్ని ఏర్పరచాలని కార్యవర్గం అభిప్రాయపడినట్లు తెలియజేశారు.

బ్యాంకుల సామాజిక అజమాయిషీకి చెందిన తన స్వంత పథకాన్ని ఆమోదించడానికి పార్టీ అంగీకరించాలని మొరార్జీ కోరారు. బ్యాంకుల డైరెక్టర్లలో ప్రభుత్వంచే నామినేట్ చేయబడిన సభ్యులు నియమించాలని, బ్యాంకులు ఎదాలు, పెట్టుబడి విధానాలను క్రమబద్ధపరచాలని మొరార్జీ దేశాయి తన పథకాన్ని వివరిస్తూ చెప్పారు.

యు.పి.లో కాంగ్రెస్ విచ్ఛిన్నానికి నాంది

ఆగ్రా కాంగ్రెస్ కార్యదర్శి రాజీనామా: పలువురు కమ్యూనిస్టుపార్టీలో ప్రవేశం

ఆగ్రా, అక్టోబరు 26

ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసు ఎత్తరం ప్రారంభం అయినట్లు కన్పిస్తోంది

కొలువులోకాని కీలకం ఆగ్రా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కరణ్‌సింగ్ పార్టీకి రాజీనామా యిచ్చారు ఇప్పటికి 40 మంది ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీ లోధన్ సింగ్ మరియు కార్యకర్తలు (ప్రధాన కార్యకర్తలు) కమ్యూనిస్టు పార్టీలో చేరారు.

ఈ నెల 23 వ తేదీన జిల్లాలోని 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రాలో సమావేశం జరుపుతున్నారు. జిల్లా మాజీ కాంగ్రెస్ అధ్యక్షులూ, జిల్లా పరిషత్ అధ్యక్షులూ అయిన శ్రీ పుష్పాల్ సింగ్ తదితరులు ఈ సమావేశం జరుగుతున్నారు.

వీరంతా కాంగ్రెసును రాజీనామాచేసి కమ్యూనిస్టులతో కలిసి కొత్త సంఘంలో చేరటానికి నిర్ణయించుకున్నారని తెలుస్తోంది.

ఈ సమావేశానికి ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కమలాపతి త్రిపాఠి, పార్లమెంటు సభ్యులు శ్రీ సత్యనారాయణ సింగ్, రాష్ట్ర మంత్రి శ్రీ జార్జిరెడ్డి, రాష్ట్ర కిసాన్ సభ కార్యదర్శి శ్రీ ఎ. పి. తివారీ పాల్గొంటున్నారు.

తెలంగాణా రక్షిత కౌల్దారీలకు ప్రభుత్వం తలపెట్టిన ద్రోహం

భూస్వాములకు రెట్టింపు చెల్లించుకోవలసి వస్తున్న స్థితి

కమ్యూనిస్టు నాయకులు శ్రీ గిరిప్రసాద్ విమర్శ

హైదరాబాదు, అక్టోబరు 26

ఆంధ్ర ప్రభుత్వం 12 సంవత్సరాల క్రితం ఆమోదించిన హైదరాబాదు కౌల్దారీచట్టం లోని 38-ఇ నిబంధనను ఖమ్మంజిల్లా ములుగుతాలూకా మినహా మిగతా తెలంగాణా ప్రాంతంలో అమలు జరపలేదనీ, ఫలితంగా తెలంగాణా కౌల్దారు ఆక్రమిత భూములనిమిత్తం భూస్వాములకు రెట్టింపుడబ్బు చెల్లించవలసి వస్తోందనీ, భూస్వాముల ప్రయోజనాలను కాపాడ్డానికే ప్రభుత్వం పై నిబంధనను యింతవరకు అమలు జరపలేదనీ తెలియజేశారు

హైదరాబాదు కౌల్దారీ చట్టంలోని 38-(ఇ)సెక్షను యావత్తు తెలంగాణా ప్రాంతం లోను అమలు జరపబడుతుందనీ. అందువల్ల తెలంగాణా కౌల్దారులు భూమి లభ్యమౌతుందనీ రెవెన్యూ మంత్రి అక్టోబరు 24న చేసిన ప్రకటనలోని వాస్తవాలను ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యస్. గిరిప్రసాద్ యీ ప్రకటనలో ఖండించిపెట్టారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణా రైతులకు 38 (ఇ) సెక్షను అమలు జరపడానికి చేసిన నిర్ణయం ఒక వరం అని పేర్కొంటూ రెవెన్యూమంత్రి వర్ణించారు.

కాని వాస్తవం యింకోవిధంగా వుంది. హైదరాబాదు కౌల్దారీ చట్టం 12 సంవత్సరాల క్రితమే చేయబడినప్పటికీ, ఖమ్మంజిల్లాలోని ములుగు తాలూకాలోను మినహా, యింత కాలంనుండి అవటంలోని 38 (ఇ)సెక్షనును మిగతా తెలంగాణా ప్రాంతంలో ఎందుకు అమలు జరపలేదని ఆయన ప్రశ్నించారు

ఇంతకితమే ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవాలు చాలా గడిచిపోయాయనీ కాని ఆంధ్ర ప్రభుత్వం లోగడ ఏ వార్షికోత్సవ సందర్భంలోనూ తెలంగాణా కౌల్దారులకు యీసామాన్యమైన ఆదినన్నవరాన్ని ఎందుకు ప్రసాదించలేక పోయిందనీ ప్రశ్నించారు. కాని యీ ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి యిచ్చిన సమాధానాలు చాలా హాస్యాస్పదంగా వున్నాయి. యావత్తు ఆంధ్ర ప్రదేశ్‌కు ఒకే చట్టం తీసుకు రావాలని ప్రభుత్వం భావించిందనీ, అందువల్ల తన పై పెక్షను అమలు జరపడం సాధ్యం కాలేదని రెవెన్యూమంత్రి సెలవిచ్చారు.

కౌల్దారీ విషయంపై లోగడ శాసన సభలో ప్రభుత్వం ఒకటి రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. ఆ బిల్లులలో పొందుపరచిన అన్ని సెక్షన్ల ప్రకారం హైదరాబాదు కౌలారీ చట్టంలోని మంచి సెక్షనుకూడా వమ్ముపోయిన విషయం స్వయంగా విదితమే. తెలంగాణా రక్షితకౌల్దారు ప్రయోజనాలకు ఆ బిల్లులలోని నిబంధనలు వ్యతిరేకమనిపిస్తు కమ్యూనిస్టుపార్టీ, యితర ప్రజాపక్షాలు, అధిక సంఖ్యాక ప్రజలు వాటిని వ్యతిరేకించడం జరిగింది. అనేకమంది సాధారణ కౌల్దారులకు ఎట్టిరక్షణ లేకపోయింది.

తెలంగాణా ప్రాంతీయ కమిటీ కూడా పై బిల్లులను వ్యతిరేకించడంతో, వాటికి స్వస్తి చెప్పడం జరిగింది. దీనికి యింత జరిగి వుంటే, తెలంగాణా ప్రజలు, ప్రజా సంఘాలు వివిధ ప్రజాసంస్థలు తెలంగాణా కౌల్దారీ చట్టాన్ని ఆంధ్ర ప్రాంతానికి కూడా వర్తింప చెయ్యాలనీ, ఆ విధంగా రెండు ప్రాంతాల కౌల్దారీ చట్టాలను ఒకే చట్టంగా సమన్వయ పరచాలనీ కోరారు. కాని రెండు చట్టాలను సమన్వయ పరుస్తానని మాటలు చెబుతున్నా, పై విధంగా తెలంగాణా కౌలారీ చట్టాన్ని ఆంధ్రకు కూడా వర్తింప చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేకపోయింది.

ప్రభుత్వ అభివృద్ధి

సమన్వయీకృత బిల్లు పేరుతో, తెలంగాణా కౌలారీచట్టంలోని అభివృద్ధికర అంశాలను, పూర్తి అభివృద్ధి నిరోధకంగా మార్చడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం.

10 లక్షల ఎకరాలు 60 వేలకు హరించుకుపోయిన ఘటన

ఆంధ్రప్రదేశ్ భూమి గరిష్ఠ పరిమితి చట్టంలోకూడా, హైదరాబాదు కౌలారీచట్టంలో పొందుపరచిన గరిష్టపరిమితిని చేర్చలేదు. హైదరాబాదు కౌల్దారీచట్టంలోని భూమి గరిష్ఠ మితి నిబంధనల ఫలితంగా భూస్వాములు సుమారు 10 లక్షల ఎకరాలభూమి అనంగా మిగులుతుందనీ, దాన్ని భూమిలేని పేదలకు పంచిపెట్ట వచ్చునని తెలియజేసింది. కాని సమన్వయ చట్టంపేరుతో యీ వాస్తవ ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరగకుండానికి ఒక చట్టాన్ని అమోదించారు. ఆ సమన్వయ చట్టం ఆమోదించిన ఫలితంగా, ఆంధ్రప్రదేశ్ మొత్తంపైనే 60,000 ఎకరాల మిగులు భూమి వుంటుందని మాజీ రెవెన్యూ మంత్రి కాననవలో తెలియజేశారు. తెలంగాణాలోని 9 జిల్లాల్లో నే హైదరాబాదు కౌల్దారీ చట్టం ప్రకారం 10 లక్షల ఎకరాలు మిగులుతుందని చెప్పిన తర్వాతనే, సమన్వయీకృత చట్టం ఆమోదించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని 20జిలాలలోను 60,000ఎకరాల భూమి మాత్రమే మిగులుతుందని చెప్పడం విచిత్రం. ఉభయప్రాంతాల చట్టాలను సమన్వయించిన తర్వాత భూస్వామ్య శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా యీ విధమైన ప్రకటనలు చెయ్యడం ప్రభుత్వానికి సిగ్గుచేటైన విషయం కాదా?

చట్టాల సమన్వయీకరణ పేరుతో భూస్వామికి కౌల్దారు చెల్లించ వలసినభూమి శిస్తును ప్రభుత్వం పెంచింది. రక్షిత కౌలారీ హక్కులను హరించడానికి ప్రయత్నించింది. భూస్వామి వ్యక్తిగతంగా సాగుచేసుకొనే భూ విస్తీర్ణం పెరిగింది. ఫలితంగా భూస్వాములు కౌల్దారుల భూములనుండి వెళ్ళగొట్టడానికి ద్వారం తెరవబడింది. ఈబిల్లుల ఫలితంగా ఆంధ్ర ప్రాంతంలో ఎంతమంది కౌల్దార్లకు లాభం కలగవలసి వుంది. అలా చేయకపోతే మూలంకింద సుమారు రక్షిత కౌల్దారు, 21,50,000 ఎకరాల భూమి వారి ఆక్రమణలో వుండనీ చెప్పే కబుర్లు కేవలం బూటకంగా తయారవుతాయి. అట్టి మాటలు ఎవరీ మోసపుచ్చ జాలవు

సింగరేణి సమ్మె

(1 వ పేజీ తరువాయి)

మణల గురించి కార్మికులకు వివరించారు.

బెల్జియంలో, ఎల్లెండు, గోదావరి ఖని కొత్తగూడెం గనులలో సమ్మె పూర్తి జయప్రదంగా సాగుతున్నదని కార్యాచరణ సమితి ప్రకటించింది.

కొంతమంది కార్మికులు పనులలోకి వెళ్తున్నట్లు కొన్ని పత్రికలలో వస్తున్న వార్తలు పట్టి అపార కల్పనలని స్పష్టపరిచింది.

అఖిలభారత ప్రధానకార్యదర్శి శ్రీ కల్యాణ్‌రాయ్‌సుందీ ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ హాలిడే వర్కర్సు యూనియన్‌లనుండి సమిష్టి కార్యాచరణ కమిటీకి సౌహార్ద సందేశాలు అందాయి.

దీర్ఘకాలిక సమ్మె పోరాటానికి సన్నద్ధం కావలసిందిగా కార్యాచరణ సంఘం, కార్మికులకు విజ్ఞప్తి చేసింది. వ్యాయమైన కోర్కెలకోసం పోరాడుతున్న సింగరేణి కార్మికులకు సహాయ సహకారాలు అందచేయవలసిందిగా సోదర కార్మిక సంఘాలను కోరింది

పట్టణంలో హర్తాళ్

కొత్తగూడెంనుంచి రాష్ట్ర రాజధానికి అందిన వార్తల ప్రకారం సింగరేణి గనుల కార్మిక సమ్మెకు సానుభూతిగా నేడు కొత్తగూడెం రామగుండం పట్టణ ప్రజానీకం ఈరోజు హర్తాళ్ జరిపారు. పారదర్శితం పూర్తిగా స్థంభించింది.

హానోయ్ పై బాంబు దాడికి వియత్నాం నిరసన

హాంగ్‌కాంగ్, అక్టోబరు 26

హానోయ్‌పైనా చుట్టుప్రక్కల ప్రాంతాలలోను అమెరికా కిరాతక బాంబుదాడులను ఉత్తర వియత్నాం గర్హించింది.

ఈ బాంబుదాడులు యుద్ధ విస్తరణలో ఓక్రొత్తదనాని విన్న విదేశాంగశాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నది.

ఈ విషయాన్ని హానోయ్‌లోని నవజైనా వార్తాసంస్థ తెలియపర్చింది.

గత రెండు నెలలుగా బాంబు దాడులను విస్తృతపరచడం, దక్షిణ వియత్నాంలో అమెరికా సైనికులను పెద్ద సంఖ్యలో దించటం గమనిస్తే ఇటీవల డాన్సన్ ఆడుతున్న శాంతి నాటకం ఒక ప్రక్క ప్రజలను మైమరపింపచేస్తూనే, రెండవ ప్రక్కనుండి యుద్ధాన్ని విస్తరించ చెయ్యటానికేనని అవగాహన మౌతోందని ఆ ప్రకటన తెలిపింది.

న్యూజిలాండ్ దుష్ప్రచారం

వెల్లింగ్టన్ అక్టోబరు 26

దక్షిణ వియత్నాం ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లభించేవరకు ఉత్తర వియత్నాంపై బాంబులను కొంతకాలం ఆపటం మంచిదని న్యూజిలాండ్ ముఖ్యమంత్రి హోలీయోకేనేటి రాత్రి పార్లమెంటులో తెలిపారు.

దక్షిణ వియత్నాంలో న్యూజిలాండ్ సైనికులను పంపే విషయం గురించి వత్తిడి ఆలోచన సాగుతోంది.

అలా విదామివ్వటం అత్యంత ప్రమాదకరమైందని, ఒక్కొక్కప్పుడు అనుకోని పరిణామాలేర్పడాయని ఆయన అన్నారు.

కొత్త పంటలకు ధరల నిర్ణయం

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 26

రాష్ట్ర ప్రభుత్వం రాబోయే కొత్త పంటలకు ధరలనునిర్ణయిస్తూఒక ప్రకటన చేసింది.

మేలిరకం ధాన్యానికి క్వింటాల్‌కు రు 55 ఉత్తమరకం ధాన్యానికి రు 70, మేలిరకం కుక్కింటాల్‌కు నియ్యం రు. 86 42 ఉత్తమ రకం నియ్యంకు రు. 101.31 వరకు నిర్ణయించింది.

మొక్క ధాన్యం ధర క్వింటాల్ కు రు. 46 లు. మొక్క నియ్యం క్వింటాలుకు రు. 72.61 నిర్ణయించింది.

తైచుంగ్‌నేటివ్, తైచుంగ్ 65, ఐ, ఆర్ 8 మున్నగు ఎక్కువ దిగుబడి నిచ్చే వంగడాలను మొక్క ధాన్యాలుగా పరిగణిస్తారు. కాని వీటికి అవసరంగా క్వింటాలు ఒక్కింటికి రు 3 ఇస్తారు.

వ్యవసాయ అప్పులు పెరగడం వల్ల ప్రభుత్వం కనీస కంట్రోలు రద్దుచేస్తూ యీ ప్రకటన గావించింది.

ఎరకొన్నలు క్వింటాల్ ఒక్కింటికి రు. 47 నష్టపోన్నవి రు. 52 వరకు నష్టపడు. 47 గాను. రాగులకు రు. 50 ల ధర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకటన నవంబర్ 10 వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

దశసూత్ర పథకానికి తిలోదకాలిచ్చే కుట్ర

కాంగ్రెస్ అధినేతల ప్రయత్నం

(విశాలాంధ్ర బ్యూరో విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 27

అఖిలభారత కాంగ్రెసు కమిటీ జూన్ సమావేశంలో రూపొందిన దశసూత్ర పథకం కేంద్ర మంత్రివర్గానికి, కాంగ్రెసు అధినేతలకు పచ్చివెలక్కాయలాగా తయారైంది. వర్కింగ్ కమిటీలోనూ, మంత్రివర్గంలోనూ మూరా తగాదాలు ఎన్నిపున్నా, బ్యాంకులు, ఏడేళ్ల బీమా, జనరల్ ఇన్సూరెన్స్ జాతీయకరణలాంటి తక్షణ కార్యక్రమాన్ని ఆచరణగాధ్యం కాదని ఎగనాం పెట్టేందుకు తెరవెనుక రాజీబేరాలు సాగుతున్నాయని తెలుస్తోంది.

23 వ తేదీన జరగబోతున్న జబల్పూర్ ఆ.భా. కాంగ్రెసుకమిటీలో నాయకత్వం దశసిరోగమన ఎంతాకు ఆమోదం సంపాదించాలని తాపత్రయ పడుతున్నది.

ఇరవైయేళ్ళ కాంగ్రెసు పాలనలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను భగ్నం చేయడమే జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసువార్డీ పోవడానికి కారణమని, యువకసభ్యులు జూన్ సమావేశంలో నాయకత్వాన్ని విశిరంగా విమర్శించారు. తక్షణం అమలు జరిపేందుకు దశసూత్రపథకాన్ని రూపొందించారు. ప్రజాదాబీని ప్రతిబింబించుతున్న ఆ ప్రతిపాదనలను వ్యతిరేకించే దమ్ములేక నాయకత్వం తాత్కాలికంగా తలవొంచింది.

తదనంతరం గుత్త వ్యాపార సంతకులనీ దశసూత్ర పథకం ఆచరణయోగ్యం కాదని విరూపించేందుకు బ్రహ్మాండ ఆంధోళన లేవదీశాయి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు, మాజీ రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ బహిరంగంగా దశసూత్ర పథకానికి వ్యతిరేక ప్రచారాన్ని సాగించారు. మంత్రివర్గంలోని మూర్తి గ్రూపు తోడ్పాటుతో కాంగ్రెసు కమిటీ సభ్యులను తరగతీయడం జరిగింది. శ్రీ యస్. ఎస్. మిశ్రా నాయకత్వాన 10 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు దశసూత్ర పథకాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయడమే సోషలిస్టు ధ్యేయానికి శ్రేయస్కరమని పేటు మార్చడం పై సభ్యాన్ని నిరూపించుతుంది

మంత్రివర్గ సమావేశంలో తెరవెనుక జరుగుతున్న సన్నాహాలను గురించి అనేక వదంతులు రాజధాని నగరంలో వ్యాపించాయి. జగ్‌జీవన్ రామ్, దామన్ దశసూత్ర పథకానికి అనుకూలంగా వున్నారనీ, మూర్తి వ్యతిరేకమనీ, ప్రధాని ఇందిరాగాంధీ గోడ మీద పిల్లివాటంగా వ్యవహరించుతున్నదనీ కొందరంటున్నారు. ఐతే సబ్ కమిటీ ఈ విషయాన్ని వదలాలనే మినహా ఈ చిక్కు నుండి బయటపడేందుకు మంత్రివర్గమంతా సుముఖంగా వుందని యోకతరం వినిపించుతోంది. ఆయా ప్రాంతాల ప్రయోజనాలకు అనుగుణంగా ఈ వదంతులు బయలుదేరి వుండవచ్చు. కాబట్టి ఎంతవరకు నిజమో అందరా చేయడం కష్టం.

రెండోవైపున దశసూత్ర పథకాన్ని అమలు జరపాలని హృదయ పూర్వకంగా కోరుతున్న కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు కొందరున్నారు. శ్రీ చంద్రశేఖర్ నాయకత్వాన ఈ గ్రూపు ప్రజానీకాన్ని కాంగ్రెసు పైపు మరల్చుకోడానికి బ్యాంకుల జాతీయకరణ వగైరాను తక్షణం అమలు జరపాలని ప్రచారం చేస్తున్నది. వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన అర్థశాస్త్ర పండితులు ఆ మోదాన్ని వీరు సంపాదించ గలిగారు

కాంగ్రెసువర్కింగ్‌కమిటీ ప్రస్తుత సమావేశంలో కాంగ్రెసు అధినేతలు జబల్పూరులో తాము అనుసరించాల్సిన ఎంతాకు నిర్ణయించుకొంటారని తెలుస్తున్నది. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్ దశసూత్ర పథకాన్ని అమలు జరపాలనే కోరుతున్నారని ఒకవర్గం ప్రచారం చేస్తున్నది. కాని అంతవరకైనా రాజకీయ కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు శ్రద్ధనుగాని, పట్టుదలను గాని కామరాజ్ ప్రదర్శించలేదు కాబట్టి ఆ ప్రచారాన్ని నమ్మడానికి వీల్లేదు

ఐతే తెరవెనుక మంతనాలు తర్జనభర్జనలు ఒక సత్యాన్ని మాత్రం తేటతెల్లం చేస్తున్నాయి కాంగ్రెసు నాయకులు తీయని కబుర్లు చెబుతూ కాంయాసన చేయగల జాతాతు నన్నగిరింది. కాంగ్రెసు వాగ్దానాలను నమ్మడాలని జనరల్ ఎన్నికలలో ప్రజలు రిదివరకే తీర్పు యిచ్చారు. కాంగ్రెసు కమిటీలోనూ, పార్లమెంటరీ పార్టీలో నూ యింకా మిగిలివున్న ప్రజాస్వామ్యవాదులకు పైతం జబల్‌పూర్ సమావేశం తనువిప్పు కలిగించవచ్చు.

వియత్నాంలో అమెరికాకు చావుదెబ్బ

వెయ్యి మందికి పైగా నష్టం

సైగాన్, అక్టోబరు 26

వియత్నాం యుద్ధంలో క్రిందటివారం దక్షిణ వియత్నాంకు సంభవించిన నష్టానికి మూడురెట్లు అమెరికాకు జరిగిందని అమెరికా సమాచారం ప్రకారం తెలుస్తోంది.

1961 జనవరి 1 నుండి 14 వేల మంది అమెరికా వారు మరణించారు. 1 లక్ష మంది గాయపడటమో బాధ లెలియజపోవటమో జరిగిందని అమెరికా సమాచారం తెల్పుతోంది.

క్రిందటివారంలో 193 మంది అమెరికా పౌరులు మరణించారని 943మంది గాయపడ్డారని ఆ సమాచారంలో పేర్కొన్నారు.

దక్షిణవియత్నాం ప్రభుత్వానికి సంబంధించినవారు తాజాగా 355 మంది గాయపడ్డారు 81 మంది మరణించారు. ఇతర సహాయ దేశాలకు చెందిన 7 గురు మరణించారు. 23 మంది గాయపడటం జరిగింది.

పుర్యేన్ పైదాడి సందర్భంగా బుధవారం నాడు నష్టపోయిన మూడు విమానాలతోకలిపి మొత్తం ఏడు అమెరికా విమానాలు నాశనమయ్యాయని అమెరికా అధికారి తెలిపారు. ఏడుగురు పైలెట్లు జాడ తెలియటంలేదు.

బ్రిటన్‌కు 350 మిలియన్ల విదేశీమారకం

లండన్, అక్టోబరు 27

బ్రిటన్‌ను సందర్శించిన విదేశీయాత్రికుల వల్ల 350 మిలియన్ పౌండ్లు విదేశీమారకం లభ్యమైందని బ్రిటిష్ ప్రయాణ సంస్థ అధ్యక్షులు నేడు ఇక్కడ తెలియజేశారు.

బర్లాండుకు చెందిన 3,184,000 ప్రయాణీకులవల్లవచ్చిన విదేశీమారకం మినహా యీ మారకం లభించిందని సంస్థ అధ్యక్షులు తెలియ జేశారు.

విశాలాంధ్ర మాసోత్సవం

నేటికి 2288 పెరుగుదల

కొత్తగూడెం

శ్రీ వి. గురుప్రసాదరావు అడ్వొకేట్

కొత్తగూడెం పట్టణంలో

4 సం॥ చందాలు * 1 అర్ధ సం॥ చందా * 5 మూడునెలలచందాలు

చేర్పించారు

శ్రీయుతులు గురుప్రసాదరావు, వెంకట్రావు, అమీర్‌ఖాన్, మరొక లాయరు బృందంగాకదలి విడికాపీలు 32 అదనంగా తీసికొనే ఏర్పాటు చేశారు.

పై 42 కాపీలుగాక, మిగతా 8 వరకు యీనెలాఖరులోగా పూర్తి చేసి 50 కాపీలు పెంచుటకు తీవ్రకృషి చేస్తున్నందుకు అభినందనలు.

సింగరేణి కాలరీ వర్కర్సుయూనియన్ కార్యకర్తలు తమకోటా 50 కాపీలు పూర్తిచేయాలి.

శ్రీ గురుప్రసాదరావుగారు 24 వ తేదీన పాల్వంచవెళ్ళి అక్కడ వారు కృషిచేసి 11మంది చందాదారులను చేర్పించారు. ఇందులో 3సం॥ చందాలు 12 పేపర్లతో పాల్వంచలో కొత్తఏజన్సీ ప్రారంభించుటకు ఏర్పాట్లు చేసినారు.

* * *

విశాలాంధ్ర రెగ్‌ఆర్డనైజరు శ్రీ వి. అంజయ్యరాజు స్థానిక పార్టీనాయకులు, గ్రామసర్పంచ్ శ్రీ కొల్లిపర వెంకటేశ్వరరావుగార్లు కలసి వీరంకిలాకు ఏరియాలో

4 అర్ధమాసాలు * 6 మూడుమాసాలు * 3 నెల చందాలు చేర్పించారు. 16 కాపీలతో వీరంకిలాకు ఏజన్సీ పునరుద్ధరించబడింది.

కరీంనగర్‌జిల్లా చెంజర్లనుండి శ్రీ రంగు రాజయ్యగారు 4చందాలు చేర్పించి, డబ్బుపంపారు.

కరీంనగర్‌నుండి శ్రీ పి చొక్కారావుగారు ఇప్పటికి 6 చందాలు చేర్పించారు.

నల్లగొండ జిల్లా 'కూర్నపల్లి'లో 5 కాపీలతో కొత్త ఏజన్సీ ప్రారంభించారు.

26, 27 తేదీలలో పత్రులు పెంచిన ఏజన్సీలు

విజయపురి నార్త్	10	సిద్ధాంతం (వ. గోదావరి)	6
విస్సన్నపేట	1	పింగళాయకొండ (నెల్లూరు)	22
బొందాయి	10	దండ్రగిరి (చిత్తూరు)	5
నందిగామ (కృష్ణా)	13		32
నెల్లూరు	25		
చందాలు		వరంగల్	1
కృష్ణా	14	కరీంనగర్	6
గుంటూరు	3	కడప	1
ఎర్రగుంట గోదావరి	1	మహబూబ్‌నగర్	1
విశాఖపట్నం	1	ఖమ్మం	1
చిత్తూరు	3		35
అనంతపురం	3		

తాజా వార్త

తూర్పు విప్పర్రులో 36 చందాలు

తణుకు తాలూకా తూర్పు విప్పర్రులో తొలిరోజు ఒక్కనాడే 36 చందాలు చేర్పించి, డబ్బు డ్రాఫ్టుద్వారా పంపామని, తాలూకా కమిటీ ప్రతినిధి పోస్టుద్వారా తెలియజేశారు.

ఏటికి 18 సంవత్సర చందాలు, 12 అర్ధ సంవత్సర చందాలు, రెండు 3 మాసాల చందాలు. మాసం చందాలు 4 వున్నాయి.

ఇంతవరకు కూలిదండు ఉద్యమంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు, ముఖ్యులు తొలిరోజునుంచి విశాలాంధ్ర చందాలను పెంచే పనిలో నిమగ్నులైనారని వార్త. తణుకు పట్టణంలో 25 చందాలు తొలిరోజు చేర్పించారు. మరో 25 చందాలు పైగా రేపు చేర్పించడానికి కార్యక్రమం వేసుకున్నారు.

తాలూకాలోని గ్రామాల్లో కూడా రేపటినుంచి పెద్దఎత్తున చందాలు చేర్పించబోతున్నామని తాలూకా పార్టీ ప్రతినిధి తెలిపారు.

ఇంకా మాసం పూర్తి కావటానికి అయిదురోజులు గూడ నిండాలేవు. ప్రతి కార్యకర్త, ప్రతి శాఖ కేంద్రీకరించి. పట్టుదలతో తమతమ కోటాలను పూర్తి చేయ గోరుచున్నాం.

— జనరల్ మేనేజరు

క్రమపద్ధతిలేని పెట్టుబడుల: ఉత్పత్తిలక్ష్యాల కోతలూ

మేనేజిమెంటు అవకతవకలకు కార్మికులు బాధ్యులా?

సింగరేణిగనులయాజమాన్యం కుతర్కాలకు యూనియన్ అధ్యక్షుని సమాధానం

(విశాలాంధ్ర విలేకరి)

కొత్తగూడెం, అక్టోబరు 26

బొగ్గుగనుల పేకరాం పిపారసుడు, అధ్యక్షులు వెలువడిన ప్రతి సందర్భంలోనూ, సింగరేణి గనులకు, బీహార్, బెంగాల్ రాష్ట్రాలలోని గనులకు మధ్యవున్న వ్యత్యాసాన్ని ఎరిగిస్తుంది. ఆ మేరకు పరిహారం యివ్వడం అనవాయితీగా వస్తున్నదే. స్థిరపడిన కార్మికుల హక్కు అది. కార్మికులు దానిని వదులుకోబోరు అని సింగరేణి కాలరీస్ వర్కర్స్‌యూనియన్ అధ్యక్షులు డాక్టరు రాజబహదూర్‌గౌడ్ నేడిక్కడ విశాలాంధ్ర విలేకరికిచ్చిన ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.

ఇది యింకుమించుగా రెండు దశాబ్దాలుగా వస్తున్నది. 1949 లో డాక్టర్ కమిటి రిపోర్టువచ్చింది. తిరిగి 1954 లో మజాందార్ ట్రిబ్యునల్ అవార్డు సందర్భంలోనూ యిదే జరిగింది అని ఆయన వివరించారు. ప్రస్తుత మెడోబోర్డు గూడా యీ మాటనే అమోదించి అందులు అనుగుణంగానే సిఫారసు చేసింది కాగా మేనేజిమెంటు యీ విషయంలో చేసే వాదనలను, ప్రదర్శిస్తున్న మొండి పట్టుదలకి అర్థంలేదు అన్నారాయన.

కంపెనీ ఆర్థిక స్థితి

కంపెనీ ఆర్థికస్థితి అంతా ఏదో జాలి పడుతూవున్నట్లుగా మేనేజిమెంటు చేసే వాదనలన్నీ ఎనలేనివి. అసలంతా పట్టి కల్పనలు లేకా వారి స్వంత సృష్టి కంపెనీ పెట్టుబడి 1½ కోట్ల రూపాయలు. ఈ పెట్టుబడితో సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యం 30 లక్షల టన్నులు 1966 - 67 సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యం 50 లక్షల 74 వేల టన్నులు. నాలుగో ప్రణాళికాలంలో మరో 30 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తిని 80 లక్షల 34వేల టన్నులకు పెంచే పథకంవేశారు. ఆ పథకంలోభాగంగా 14 కోట్ల పెట్టుబడి పెట్టారు. ఈ పెట్టుబడి వినియోగంలోకి రాకుండా నిలిచిపోయి వుంది. దీనివల్ల యోగంగా ఉత్పత్తి లేకుండా వున్న యీ పెట్టుబడిమీద కంపెనీ 70 లక్షల రూపాయల వడ్డీ చెల్లిస్తున్నది. కాగా వున్నట్లుండి ఉత్పత్తి లక్ష్యాన్ని తగ్గించివేశారు. ఇప్పుడు జరుగుతున్నఉత్పత్తి 40 లక్షల టన్నులు మాత్రమే. ఇంకుమానీ, పెట్టుబడి నియోగంగా పడివుండటానికానీ అదనపు కార్మికుల దేమీ తప్పులేదు. అని ఆయనవివరించారు.

పరిష్కారం?

పరిశ్రమను యీస్థితి నుండి బయటపడేందుకు మార్గం ఏమిటి? బొగ్గుపరిశ్రమలోని కార్మికులను వ్యాయంగా చెల్లించవలసిన మొత్తాన్ని బిగబట్టడంగానీ, వారి న్యాయమైన కోర్కెలను తిరస్కరించడంగానీ కాదు. ఉత్పత్తిలక్ష్యాన్ని పెంచి, ఉత్పత్తిని తగినంత పెంచేందుకు కంపెనీ కృషి చేయాలి

మన దక్షిణ భారత దేశంలో సింగరేణి గనులకు కీలక స్థానం వుంది. ఈ పరిశ్రమాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తన నవరత్నాలయంలో ఒక ప్రత్యేక స్థానం యిచ్చి ఏర్పాటు చేసింది. ఈ పావలాశాల్ని నడ్డివిరుగా నరమోకరం కంపెనీ ఏది.

ఈ స్థితిలో కార్మికులు వారికి నాయకత్వం వహిస్తున్న బలమైన కార్యాచరణ సంఘమూ, బెంగాల్, బీహార్ గనులకూ, యీ గనులకూ ఎర్రపున్ను వ్యత్యాసాన్ని పాటించాలనీ, ఆ మేరకు వేతనాల్లో సూచనలు వుండాలనీ కోరుతున్న కోర్కెలు పూర్తిగా న్యాయసమ్మతం. ఈ కోర్కెలు ఏరోజు నుండి నెరవేరుతాయో, ఆ రోజు నుండి సమ్మె నిలిపివేయడానికి సిద్ధమని సింగరేణి గనుల కార్మికులు ప్రకటించినప్పటికీ సమ్మె నేటికి 7 రోజులుగా కొనసాగుతూవుంది.

రహస్య నాగాల కొత్తప్రభుత్వం

అధ్యక్షునికి సర్వాధికారాలు: పార్లమెంటు రద్దు

కొహిమా, అక్టోబరు 26

రహస్య నాగా ఫెడరల్ ప్రభుత్వం అధ్యక్షులు మానీ నేడు పార్లమెంటు నిర్ణయం ప్రకారం అని అధికారాలు తన హస్తగతం చేసుకుంటూ రహస్య పార్లమెంటును, మంత్రిమండలిని తొలగిస్తూ ఒక వటికా ప్రకటన విడుదల చేశారు.

శ్రీ మానీయా అయిదుగురు సభ్యులున్న సలహామండలిని నియమించారు. వారిలో రామ్యో (మాజీ అధికార కార్యదర్శి) కలుమట్సుబె (మాజీ ప్రధాని). చుంబె మోమ్మోతీ, మాదాన్, నెవాన్‌లు ఉన్నారు.

అధికారాన్ని చేపడుతూ అధ్యక్షుడు నాగా ప్రజలకు ఒక సందేశాన్ని విడుదలచేస్తూ నాగా రహస్యనివాసంలో మాట్లాడ దన్నారు. నాగాలాండ్‌లో శాంతికొరకు తన ప్రభుత్వం పనిచేస్తుందన్నారు

చైనాలో శిక్షణ పొందుతున్న కొందరు నాగాలను గురించి తెలుసుకోవాలని ఆశయాలను వ్యతిరేకించే ఎట్టి ఉద్యమాలు జరుగవన్నారు. ఫెడరల్ ప్రభుత్వంచే నిరసించబడ్డ రహస్య నాగాలకు క్షమాదానం చేస్తూ ఆయన ప్రకటించారు.

1961 అక్టోబరు 26 నుండి ప్రభుత్వానికి చెందిన అన్ని అధికారాలను తాను హస్తగతం చేసుకుంటున్నానని ఇదివరకే విజ్ఞప్తి అయినదని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మండలి, కాబినెట్ లోపలా అనేక రహస్య పార్లమెంటు హాలు తాత్కాలికంగా రద్దుచేయబడ్డాయి. కొత్త ప్రభుత్వం పరిపాలనా వివరాలు త్వరలో ప్రకటించబడుతుంది ఇది నాగా వర్గాలలో ఆశ్చర్యమును ఏర్పరచినదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నాడు.

గుంటూరు అగ్రహారం వేదల విజయం

దేవస్థానం మాన్యం కొనుగోలుకు 81½ వేల రూపాయలు ఉచితంగా ప్రభుత్వ మంజూరు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, అక్టోబరు 27

గుంటూరు ఆనందతీర్థ అగ్రహారంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాన్యంలో గత 30 సంవత్సరాలుగా నివసిస్తున్న పేద ప్రజానీకానికి ఆ మాన్యం కొనుగోలుకు ప్రభుత్వం రు 81.520 లు ఉచితంగా మంజూరు చేసింది

గత 30 సంవత్సరములు పైగా హరిజనులు, హరిజన క్రిస్టియన్లు, వెనుకబడిన తెగవారు ఆనందతీర్థ అగ్రహారంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి మాన్యంలో యిండ్లు వేసుకొని నివసించుచున్నారు మాన్యం విస్తీర్ణం సుమారు 8 ఎకరములు.

1957-1958 సం. మాన్యంలో వున్నవారు గృహనివాసుల సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, వారు యిండ్లు నిర్మించుకొనుటకు మాన్యాన్ని ఉచితంగా యివ్వాలని కలెక్టరును అర్జీ పెట్టుకొన్నారు. దాని కలెక్టరు ఎకరం 1కి రు. 3000/- చొప్పున ధర నిర్ణయించి ఆ మాన్యాన్ని ఎక్సైజ్ చేయుటకు డబ్బు కడుపని సంఘాన్ని కోరారు. తరువాత 1957 నుండి 1961 వరకు రు. 18,520 గృహనివాసులవద్ద వసూలుచేసి ప్రభుత్వ

విశాలాంధ్ర

ఉత్తరప్రదేశ్ సంక్షోభ పరిష్కారం

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఎదుర్కొన్న సంక్షోభం ప్రస్తుతానికి పరిష్కారమైంది. అక్టోబరు 15 న రాజీనామా చేసిన అయిదుగురు కె. యస్. పి. మంత్రులు ఇద్దరు కమ్యూనిస్టు మంత్రులు తమ రాజీనామాలను ఉపసంహరించుకున్నారు. 2 రూపాయల లోపు శిస్తు చెల్లించే రైతులకు శిస్తు రెమిషన్ ఇచ్చేందుకు ప్రిజెన్షన్ చట్టం క్రింద పట్టబడిన కేసులన్నిటిని పరిశీలించేందుకు ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ అంగీకరించారు

కనీస కార్యక్రమంలోని ఈ రెండు అంశాలను అమలుజరిపే విషయంలో ముఖ్యమంత్రి ఇంతకాలం అవలంబించిన మొండి వైఖరిని విసర్జించినందువల్లనే ఇప్పటికి ఈసంక్షోభం పరిష్కారమైంది.

ఈ ఉదంతంద్వారా ప్రజాతంత్ర ప్రతి పక్షాలు కొన్ని గుణపాఠాలు గ్రహించవలసిందే.

కాంగ్రెసేతర మంత్రివర్గాలు అనేక పార్టీల కలయికతో ఏర్పడినవి పశ్చిమ బెంగాల్. కేరళలలో వామపక్షపార్టీల ప్రాబల్యాన్ని, ఉత్తరప్రదేశ్‌లాంటిచోట్ల జనసంఘంవంటి మతవాద శక్తులకు ప్రాబల్యం హెచ్చుగాఉంది.

ఆరు నెలల క్రితం కాంగ్రెసు వ్యతిరేక ప్రజాపెల్లుబ వలితంగా క్యామ్నాయ మంత్రివర్గాలు ఏర్పరచే అవకాశంఏర్పడినపుడు జనసంఘంవంటి మతవాదపార్టీలు సైతం, ప్రజలకు తక్షణ సమస్యల పరిష్కారానికి దోహదకరమైన కనీసకార్యక్రమాన్ని ఆమోదించాయి. కాంగ్రెసునుండి విడిపడిన చరణ్‌సింగ్‌వంటి మాజీ కాంగ్రెసువాదులు సైతం కనీస కార్యక్రమానికి అంగీకరించారు

కాని ఆ పిమ్మట, ప్రజాపెల్లుబ వెనుకడుగు వేసిందనే భ్రమతో లేక తమకు సంఖ్యాబలమున్నది గనుక తమమాట నెగ్గుతుందనే ధీమాతోనో కనీస కార్యక్రమంలోని అంగీకృత అంశాలను పక్కనపెట్టవలసి నిరాకరించారు.

ఈ కారణంవల్లనే ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలోని వామపక్ష శక్తులైన సంయుక్త సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీలు - ఈ కీలక అంశాలపై రాజీనామాచేసి, మంత్రివర్గంపై ప్రజాతంత్ర వత్తిడి యోగించవలసి వచ్చింది. పదిరోజుల సంక్షోభానంతరం చరణ్ సింగ్ తన మొండివైఖరిని విడనాడడం, ఉత్తరప్రదేశ్‌లో ప్రజాతంత్ర వామపక్ష శక్తులు సాధించిన విజయంగా చెప్పవచ్చు.

ఇటి పరిణామం సాధ్యమనీ, వాంఛనీయమనీ, విశ్వాసం, అవగాహన లేనందున, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మార్క్సిస్టుపార్టీ, యస్. యస్. పి కమ్యూనిస్టు పార్టీలపై మొదటినుండి దాడిచేస్తూ వచ్చింది. మంత్రి పదవులపై ఆశతో ఈ పార్టీలు ప్రవర్తిస్తున్నాయంటూ విమర్శిస్తూ వచ్చింది.

మరొకవైపున కాంగ్రెస్‌పార్టీ, ఆ పార్టీకి చెందిన పత్రికలు తరగుత్తవర్గాలు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ పతనం భాయమైనప్పటి ఆల్పసంతోషం ప్రకటించాయి అందుకుగాను వాటిమాటుగా ప్రయత్నాలు చేశారు

ఈ ఇరువర్గాల ఊహలు భగ్నమై ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం పరిష్కారమైనది. ముఖ్యమంత్రి వైఖరిలో ప్రజాతంత్ర మార్పు స్వల్పంగానైనా వచ్చింది.

కాగా ఇదిచాలా స్వల్ప విషయం. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం లేవనెత్తిన వాగ్దానాలను అమలుజరుపుతూ, కాంగ్రెసు పాలనకంటె భిన్నమైన, ప్రజలకు లాభకరమైన పరిపాలన ఏర్పరచవలసి పుంది. కనీస కార్యక్రమంలోని అంశాలను అమలు జరిపేందుకు, ఆ కార్యక్రమంలోని వామపక్ష శక్తులు ముఖ్యంగా యస్ యస్. పి. కమ్యూనిస్టుపార్టీలు కలసి కట్టుగా కృషిచేసినప్పుడే ఈ పరిణామం అందం అదే ఉత్తరప్రదేశ్ ఘటనలనుండి వామపక్షపార్టీలుగ్రహించవలసిన గుణపాఠం

తిరిగి ఇజ్రాయిల్ దురాక్రమణ

ఇజ్రాయిల్ దురాక్రమణ చర్యల ఫలితంగా తిరిగి పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడ్డది.

తన డిస్ట్రాయర్ నౌకను ఈజిప్టు నుమ దజలాలలోకి పంపిన పిమ్మట పడమర గట్టున ఉన్న ఈజిప్టు నూనె శుద్ధి కర్మాగారాలపై గాలిలోనుండి బాంబులు కురిపించి ఇజ్రాయిల్ కవ్వింపు చర్యలు సాగించింది. ఈ సేనలు ఇందుకు తీవ్రంగా ప్రతిఘటించటం ద్వారాను తమ దేశంలోకి వచ్చిన ఇజ్రాయిల్ డిస్ట్రాయర్ నౌకను ముంచివేయటం ద్వారాను ఇజ్రాయిల్ దురాక్రమణకు తగు గుణపాఠం చెప్పాయి.

సూయజ్ తూర్పు గట్టున ఇజ్రాయిల్ సేనలున్నంతవరకు సిరియా ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంటుంది సూయజ్ కాలువ వరకే ఉంటుంది తిరిగి పోరాట ప్రజ్వలన ప్రమాదమూ నిరంతరం ఉంటూనే ఉంది

సూయజ్ కాల్వ మూతపడిన ఫలితంగా పాశ్చాత్య రాజ్యాల వాణిజ్యాలకు ఎంతో నష్టం వస్తున్నది. భారతదేశం వంటి దేశాలు కొంత ఇబ్బందికి గురి అవుతూన్నమాట నిజమే కాని ఈ తీవ్రదాయానికి సైతం కొరత వస్తూనే ఉన్నది

సూయజ్ కాల్వ తూర్పు గట్టున ఇజ్రాయిల్ సేనలున్నంత వరకు సూయజ్ కాల్వను తెరిచే సమస్య లేదని ఈజిప్టు అధ్యక్షులు స్పష్టం చేశారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులకు గురైనప్పటికి సర్వం సహాధికార పరిరక్షణను ఏ స్వతంత్ర దేశమూ అంగీకరించజాలదు. కనుకనే ఈజిప్టు ఈ సమస్యపై సహజంగానే పట్టుబిగిసి అవలంబిస్తున్నది

సూయజ్ కాల్వ తిరిగి రాకపోకలకు తెరవబడాలని వాంఛించే దేశాలు, ఇజ్రాయిల్ దురాక్రమణ నిర్మూలనకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవటం అవసరం. దురాక్రమణద్వారా లభించిన తాత్కాలిక విజయాలతో గర్వించి ఉన్న ఇజ్రాయిల్ ఆటకట్టించవలసి ఉంది.

అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ వంటి పాశ్చాత్యరాజ్యాల సహకారం ఇజ్రాయిల్ ఇప్పటికీ తన దురాక్రమణ ధోరణిని కొనసాగిస్తున్నది. లేనిపక్షంలో ఏనాడో ఇజ్రాయిల్ వెనకడుగు వేసేది

దురాక్రమణ అంతమైన పిమ్మట పశ్చిమాసియా సమస్యకొక రాజకీయ పరిష్కారం కొరకు కృషిచేయటానికి సైతం ఈజిప్టు తదితర అరబ్ దేశాలు సంసిద్ధత వెలిబుచ్చాయి. ఐనప్పటికీ ఇజ్రాయిల్ వైఖరిలో మార్పులేదు

పశ్చిమాసియాలో తిరిగి ఎట్టి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినా, అందుకు ఇజ్రాయిల్. దానిని బలపరుస్తున్న పాశ్చాత్య రాజ్యాలే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది

పశ్చిమాసియాలో జరిగిన పోరాట విరమణ ఉల్లంఘనలను ఖండిస్తూ తాజాగా భద్రతా సమితి ఏకగ్రీవంగా తీర్మానించింది రాజకీయ పరిష్కారం కొరకు కృషి చేయవలసిందిగా. ఉభయ పక్షాలకు విజ్ఞప్తి చేసింది

ఈ తీర్మానాన్ని ఇజ్రాయిల్ చేత చిత్తశుద్ధిగా అమలు జరిపించే బాధ్యత సామ్రాజ్యవాద రాజ్యాలపై ఉంది అలా జరిగితేనే పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి ప్రాతిపదిక ఏర్పడగలదు

వినుకొండ తాలూకాలో కాటక పరిస్థితుల తీవ్రత

[గుంటూరుజిల్లావినుకొండతాలూకాలో ఈనెల 13 నుండి 24 వరకూ పర్యటించి, ఆ తాలూకా జిమ పరిస్థితుల గురించి వివరిస్తూ జిల్లా వ్యవసాయకార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి కృపానందం వ్రాసిన వ్యాసం ఈ దిగువ నిస్తున్నాం:]

శ్రీ

బొడ్డు కృపానందం

ప్రధాన కార్యదర్శి

గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం

వినుకొండ తాలూకాలో 2 మాసాల నుండి వర్షాలు లేక వేసిన పైరు ఎండిపోయి రైతాంగం, వ్యవసాయ కార్మికులు దుర్భర పరిస్థితుల్లో అలమటిస్తున్నారు. తినడానికి తిండిలేక, జీవించడానికి సమస్యలు దొరకక వ్యవసాయ కార్మికులు వలసలు వెళ్ళే ప్రయత్నాలలో వున్నారు. దీనికితోడు అనుగాలం తమ బోడ్డి నాగు లేనుమంటున్న ఇంకను సాగువారైనమ ఐనటికి గెంటి ఆ భూములను స్వాహా చేయడానికి భూస్వాములు ప్రయత్నిస్తున్నారు.

ఈతాలూకాలోని ఈపూరు బ్లాకు, ఈపూరు, ఇనుమెళ్ళ, శిరుపాలెం, మేళ్ళవాగు, బొమ్మరాజవల్లి వెల్లటూరు, కనుంలపేట్ట, గుండ్లపల్లి, ఇండ్రిక, వేల్పూరు, బొల్లూరు, వగైరా గ్రామాలలోను అట్టే వినుకొండ బ్లాకులో కావుమంచి, పల్లం ఐండ, కంతర్ల, ఏనుగుపాలెం, నూతెండ్ల, చీకటిగల పాలెం, నరిగెడ్డ వగైరా గ్రామాలలో వ్యవసాయం గా పరిశీలించగా మొదటి వర్షములకు పత్తి కొర్ర, శొన్న, పెసలెగ, ఆముదాలు, కంది వగైరా పైర్లువేయవలసినవి. ఈ పైర్లు వేసినతరువాత ఒకటి, రెండు వర్షములు తప్ప ఇంతవరకు వర్షములు లేవు

అందువలన ఈ పైర్లు ఈ రెండు మాసముల నుంచిఎండిపోవటానికి పెరుగుతూవచ్చినవి. ఎక్కడైనా కాస్త సారవంతంగా వున్న నల్లరేగడిగావున్నకొద్దిపాంతములలో మాత్రమే స్వల్పమైన కొలదిగా పండినవి. ఈ తాలూకాలో ఎక్కడైనా రెగడివున్నదంటే అది నల్లగొండ వంకు అనిచెప్పుటమాత్రం కష్టమే. దాదాపు తాలూకాలో ఎర్రదొమ్ము, కొండప్రాంతము, కొండలోయ భూములు వగైరా భూములలో వేసిన పైర్లు పూర్తిగా మాడిపోయినవి. కొన్నిరోజుల గొడ్లమేతకు ఉపయోగపడినట్లుగా మన్నది. మెట్టపైర్లను వంటంచేసినంతవరకు అన్నిచోట్ల అర్థాన్నమగా నున్నది. కంది, ఆముదాలు యిక వర్షమురాస్తే తప్ప పండవని రైతాంగము భయపడుచున్నది.

పైరపంటవేయుటకు శేషించిన భూమిని, దుక్కులు దున్ని వర్షం ఎప్పుడు పడుతుందామని యిప్పటి వరకు ఎదురు చూస్తున్నారు. మురిసిగా మొదలవలసిన వర్షమువస్తే ఆశపడరు. ఆ ప్రాంతంలలో పైర ఎండుటాగా పరిగి, పైరుతోన్న ఎదబెట్టుచున్నారు. తాలూకాలో కొనపొగాకు, నాటుపొగాకు, పైపొగాకులు వేస్తారు. అంగలూరు, కావుమంచి, కొద్దిగా పిట్టంబండ గ్రామ ప్రాంతాలలో కొంత భూమిలో మాత్రమే నీరాశతో వేయుచున్నారు.

తాలూకా మొత్తంగా చూడబోతే, ఇప్పటికి వండిన పునాస, గతంలో దాచి వండిన పోట 1 ఎకరానికి 4 బస్తాలుంటే, ఈసారి దాచివండినపోట 1 ఎకరమునకు 1 బస్తా మాత్రమే వండినది. అట్టే జొన్న, కొర్ర మాత్ర ఇంతకన్న తక్కువే వండినది.

చెరువు క్రింద సాగాజి

తాలూకా మొత్తంగా చెరువుల క్రింద సాగయ్యే సాగాజి భూమి ప్రస్తుతం అందిన సమాచారాన్ని బట్టి దాదాపు 18 గ్రామాలకు సంబంధించి 20000 ఎకరములు సాగవుచున్నట్లు తెలియవచ్చింది. వివిధ కంటర్ల చెరువు క్రింద సాగు మారు 3500 ఎకరములు.

దొంతపూడు	3000
నూతెండ్ల	2000
వెల్లటూరు	1000
జనపాలు	1000
దోసూరు గుండం	1000
ఈపూరు	1000
తలార్లపల్లి	1000
కొప్పెర్ల	1000
కొండముట్ల	500
తిమ్మాపురం, అంగలూరు	500
మేళ్ళవాగు	500
ఇండ్రిక (గుండుపల్లి)	500
కనుమల చెర్వు	500
రేచుపర్లపల్లి	500
కంతరంపాడు	500
కావుమంచి	1000
పేర్నూరు	500
గుమ్మనంపాడు	500

పైనఉదహరించిన మొత్తం 20,000 ఎకరములకు మొదట పడిన వర్షపు నీటితో నాట్లు వేశారు. ఇండ్రిక చెరువు క్రింద వున్న 500 ఎకరములు అనడం నాట్లే వడకపోవుట మరి విమర్శింపక దగిన విషయం. ఈ చెరువుల్లో క్రమాను గతంగా నీరు బాగా పోయి 10 రోజుల నుంచి నీరులేక నీరున్న వారి ఈ పైరు వంటూ ఎండుచూచిని రైతులు భయ భ్రాంతులగుచూ వర్షం కొరకు నీటి కన్నులతో ఎదురు చూచుచున్నారు.

కాని పైనుదహరించిన చెరువులలో కంతర్ల, కావుమంచి, పేర్నూరు చెరువులకు మాత్రము సాగారున్న పాలకొలువ నీరును నీటితో నిండగా పై ఆయకట్టుల వంతర్తనింపులతో పాటు మరి పెట్టి పెట్టుకున్నారు. చెరువులలో నీరులేని గ్రామముల పరిస్థితి యిక చెప్పనలంచిగాదు.

పశుగ్రాసం కొరత

తాలూకాలో మొత్తంగా చూస్తే పశువులకు పశుగ్రాసం కొరత ఎక్కువ. గొర్రెలుండడు. ఆవులు, గేదెలు మున్నగు పశువులకు విపరీతంగా అవి తాలూకాలో ఈ తాలూకాకు ప్రత్యేకత వున్నది. ఇప్పుడు అడవి, కొండలు దీనికి పొగోళకంగా కారణమైనవి యున్నది. అందువల్ల ఈ ప్రాంతానికి తెలారి, రేపల్లె, దావల్ల వగైరా ప్రాంతాల నుండి వేలాది పశువులు మేపుకు వస్తూ వుంటాయి. ఈ పశువులకు దీర్ఘకాలంగా వర్షాలు లేనందున అంగిక, వెల్లటూరు రావులాపురం, మేళ్ళవాగు ప్రాంత అడవి కొండల ప్రాంతములలో మేతలేక పశువులు నశించి పోవుచున్నవి. ఇక గ్రామీణ ప్రాంతాలలో దీర్ఘకాలం వర్షములు లేనందున అల్లుడిస్తూ పెరిగి మాడుచున్న పైరు మరోక సారం తన్న పశు గ్రాసం దక్కిట్టుగా లేదు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో పశువులకు మేత లేక, ఆర్థిక దుస్థితికి లోనై పశువులను అమ్మి వ్రయత్నము జరుగుచున్నది. ఇక ముందుముందు ఈ పశువుల పరిస్థితి ఏమౌతుందో తెలియకున్నది. పశుపోషణ కుటుంబములో నైనా వర్షములు పడుననే గంపెడంత ఆశతో ఎదురు చూచుచున్నారు.

బంజరు భూములు

తాలూకాలో పారెస్టు బంజరు పేలాది ఎకరములు వున్నది. కొండ అంచులందు, పారెస్టు దిగువప్రాంతాలలో ఇండ్రిక, మెకలదిన్నె, వెల్లటూరు, నాయుడుపాలెం, రావులాపురం, రేమిడిచెర్ల, మేళ్ళవాగు, హనుమాపురం, గుమ్మనంపాడు, బొల్లాపల్లి, ఇనుమెళ్ళ, బొమ్మరాజవల్లి వగైరా పారెస్టు ప్రాంతములలో వెల్లటూరులేక. సాగుమలాయతీపైన దాదాపు 10,000 ఎకరములబంజరు, పారెస్టుపేటతో వడాపురాయున్నది. ఇది సాగుచేయువారికిపారెస్టుడిపార్టుమెంటువారి విధంగనుక ప్రతిబంధకముగా మన్నవి. ఈ బంజరును వెంటనే రిసర్వుగా మార్చి ఆయా ప్రాంత పేదలకు పాగుకు యివ్వటం జరగాలన్న ఆశాన దుస్థితిని నివారించుటకు ఎంతైనా అవసరం.

ఇంకా పొగాకుమీదుగా సాగు చేయుచున్న బంజరుకు గాంధీనగరం, కనుమలచెర్వు, క్రొత్త గాంధీనగరం మున్నగు ప్రాంతాలలో పెనస్సీ సొసైటీ పేటతోనుమాకు 600 ఎకరములు, మేళ్ళవాగు, రెడ్డిపాలెం, హరిజనులు, ముత్తరాసి వగైరా వారిపేర పెనస్సీ సొసైటీ క్రింద 600 ఎకరములు ఇండ్రిక డి. పి. లాండ్ సొసైటీపేటతో దాదాపు 100 ఎకరములు, ఈ విధంగా తదితర సొసైటీలపేరదాదాపు 3000 ఎకరముల బంజరుసాగుచేయుచున్నారు. ఇంకావాగు, దొంక, బొత్తుడు వగైరా బంజర్లు పెదకంబర్లు, ఏనుగుపాలెం, బొల్లూరు, వేల్పూరు, కొత్తపల్లి, ఉప్పరపాలెం, పట్టెం గుంట, వెల్లటూరు, ఇనుమెళ్ళ, శిరుపాలెం, బొమ్మరాజవల్లి, మేళ్ళవాగు గుమ్మనంపాడు హనుమాపురం, ఇండిక, కొత్తలూరు, నూతెండ్ల, వగైరా గ్రామాలలో, అలాగే ప్రతి గ్రామంలో కనీసం 50 ఎకరములు మొదలు 100 ఎకరముల వరకు మాకు కంటిన సమాచారమును బట్టి మొత్తంమీద, 6000 ఎకరముల బంజరు సాగుచేయుచున్నట్లు తెలియుచున్నది. సొసైటీల క్రింద గాని, తదితర సాగు బంజరుగాని 9000 ఎకరములున్నట్లుగా మాకు సమాచారమందినది. దీనా ఈ బంజర్లు పూర్వము నుండి సాగుచేస్తూ, శిస్తు పెన్నాలు కడుతున్నా ఇప్పటికీ పట్టాలు యివ్వకపోవటం జరిగి పోవుచున్నవి. పారెస్టు, గ్రామాలకాస్థలపెట్టే యిర్చుండడు గ్రామాలలో భూస్వాముల వోట్ల న్యాయాలు సాగుచునే యున్నవి. ఉపాధిహీనత కొట్టుర్లు. ఉప్పరపాలెం మధ్యలో సాగు దారంపోవు పుచూరు 100 ఎకరములున్నది అందులో సుమారు పాగుకు పీటలాయున్న బంజరు దాదాపు 25 ఎకరములు. ఉప్పరపాలెపు పేదలు గత 6, 5 సంవత్సరముల నుండి, పొరములు పొందుచు, శిస్తులు వగైరాలు, నందీరా, ఎంతో వెల్లించుచూ సాగర పీడుకష్టంచేతనే ఆశతో నేడు కాస్తున్నా ఉత్తరోత్తరా నైనా తమ పిల్లలకు ఆధారంగా వుంటుందనే ఆశతో భూమిని కరిపిట్టుకొని యున్నారు రాని వారం రోజుల కిందట కొత్తర్ల మునసబు బక్క భూమాల వెంకట కృష్ణయ్య నుద్దతుతో హైదరాబాద్ ప్రాంతం నుండి పోలీసులను కొనలనే పేరుతో తన్ని కొట్టర్లలో ఇల్లు కొనుక్కొని నివసిస్తూ వున్న, రామారావనే భూస్వామి ఉప్పరపాలెం పేదల చిరకాలం నుండి సాగుచేయుచున్న పడుడు భూమిని దౌర్జన్యము చేసి గట్లు పోయించి సాగువారులను బెదిరించి వెళ్ళగొట్టుటకు ప్రయత్నించగా, తమ భూమిని రక్షించుకొనుటకు 4 రోజుల క్రితము భూమిలో వేసిన గట్లను చెదరగొట్ట మామూలుగానే ఉప్పరపాలెంసాగువాళ్ళు సాగు చేస్తున్నారు. ఇదితెలిసి భూస్వాము, కొట్టర్లమున వేణు మరికొందరుబంధువులతో దాదాపు 50 మంది తన్నుడు, కటారులు, కర్రలతో ఉప్పరపాలెం సాగువార్ల పైకి దౌర్జన్యంగా బయలుదేరి భూమివద్దకు పోయారు. వీరిని సాగువాళ్లు ఈ విషయం తెలిసినూడ. కొండపల్లి గ్రామంలో లేనందున ప్రతిఘటించి, అరోజు వెళ్ళలేదు. కాని సాగువాళ్లు భూములవద్దకు వెళ్ళవున్నట్లయితే, భూస్వాములకు వీరి సాగువార్లకు పెద్ద సంఘర్షణ జరిగి ప్రాణాలకే ప్రమాదమే ఏర్పడే పరిస్థితి ఏర్పడి వుండేది. ఈ రకంగా ప్రమాదకర దౌర్జన్య పద్ధతులతో ఉప్పరపాలెం సాగువార్లను భూమి నుండి వెళ్ళగొట్టుటకు ప్రయత్నించుచున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితి పేదల కాసు పెంగలేకపోతే ప్రభుత్వం పద్ధతులు పున్నదనే అహంకారముతో ఈ దుష్ట ప్రయత్నాలు చేయుచున్నారని తెలుస్తుంది.

ఈ విధంగానే కడెంగుంట గ్రామానికి సంబంధించిన ఈపూరు బ్లాక్ పైన ప్రతిదేంబు పద్ధతుతో. దాదాపు 10, 12 సంవత్సరముల నుండి కౌలాన్నిస్తూ అంబవర్తన్నున్న 150 ఎకరముల భూమిని సాగుచేసుకుంటున్న లంబాడీలందరి వారిని. ఆ ప్రాంతమునుండి వెళ్ళ గొట్టాలనే దుష్ట ప్రయత్నముతో కొండపల్లి దిండుగా వచ్చి సుగాలీలపై దౌర్జన్యము చేయగా వారు అశక్తతో ఎదురు తిరిగి వారి హక్కులను కాపాడుకొనుటకు పిలవబడ్డారు. ఇది తెలిసిన ఈపూరు బ్లాక్ పైన ప్రతిదేంబు ఈ భూములను ఆక్రమించుటకు వీలుగాన సుగాలీలపై పోలీసుల ప్రాపకంతో తప్పుడు కేసులు బనాయించి పోలీసు స్టేషనుకు అరెస్టుచేసి తీసుకొని రావడం, వారు తాకట్టు మీద విడుదల కావడం, ఈ రకంగా సాగుదార్లపై దౌర్జన్యాలకు గ్రామపెద్దలందరూ పూనుకొంటున్నారు. గనుక ప్రభుత్వమువారు ఈ ప్రాంతములో పేద సాగువార్లపై జరుగుతున్న దౌర్జన్య ప్రయత్నాలను అరికట్టి, భూస్వాములనుండి అక్రమస్థలాలోర్చి అరణ్యమును సాగుచేయుచున్న పేద సాగువార్లకు తగిన రక్షణనుకల్పించి వారి భూములు వారికిదక్కేటట్లు చేయ వలసినదిగా కోరుచున్నాము. దీనితో సరస భూముల మీద జరుగుతున్న దౌర్జన్యాలను ప్రభుత్వమే కారణమని నమ్మవలసి వస్తుంది.

వ్యవసాయ కార్మికుల ఆర్థిక దుస్థితులు

తాలూకాలో వ్యవసాయ కార్మికుల దారిద్ర్యతలు గమనించి వస్తుంటే వేదనా నిండిన వస్తువు వర్ణనలు లేవు. అర్థమాలు లేక వందలు వందల కుటుంబాలు పస్తులుండేస్థితి కలదు. పనిలేక పస్తులుండేస్థితి ఉన్నదని ఉపాధిహీనత కొట్టర్లు. ఉప్పరపాలెం, పట్టెంగుంట, వెల్లటూరు, ఇనుమెళ్ళ, శిరుపాలెం, బొమ్మరాజవల్లి, మేళ్ళవాగు గుమ్మనంపాడు హనుమాపురం, ఇండిక, కొత్తలూరు, నూతెండ్ల, వగైరా గ్రామాలలో, అలాగే ప్రతి గ్రామంలో కనీసం 50 ఎకరముల మొదలు 100 ఎకరముల వరకు మాకు కంటిన సమాచారమును బట్టి మొత్తంమీద, 6000 ఎకరముల బంజరు సాగుచేయుచున్నట్లు తెలియుచున్నది. సొసైటీల క్రింద గాని, తదితర సాగు బంజరుగాని 9000 ఎకరములున్నట్లుగా మాకు సమాచారమందినది. దీనా ఈ బంజర్లు పూర్వము నుండి సాగుచేస్తూ, శిస్తు పెన్నాలు కడుతున్నా ఇప్పటికీ పట్టాలు యివ్వకపోవటం జరిగి పోవుచున్నవి. పారెస్టు, గ్రామాలకాస్థలపెట్టే యిర్చుండడు గ్రామాలలో భూస్వాముల వోట్ల న్యాయాలు సాగుచునే యున్నవి. ఉపాధిహీనత కొట్టర్లు. ఉప్పరపాలెం మధ్యలో సాగు దారంపోవు పుచూరు 100 ఎకరములున్నది అందులో సుమారు సాగుకు పీటలాయున్న బంజరు దాదాపు 25 ఎకరములు. ఉప్పరపాలెపు పేదలు గత 6, 5 సంవత్సరముల నుండి, పొరములు పొందుచు, శిస్తులు వగైరాలు, నందీరా, ఎంతో వెల్లించుచూ సాగర పీడుకష్టంచేతనే ఆశతో నేడు కాస్తున్నా ఉత్తరోత్తరా నైనా తమ పిల్లలకు ఆధారంగా వుంటుందనే ఆశతో భూమిని కరిపిట్టుకొని యున్నారు రాని వారం రోజుల కిందట కొత్తర్ల మునసబు బక్క భూమాల వెంకట కృష్ణయ్య నుద్దతుతో హైదరాబాద్ ప్రాంతం నుండి పోలీసులను కొనలనే పేరుతో తన్ని కొట్టర్లలో ఇల్లు కొనుక్కొని నివసిస్తూ వున్న, రామారావనే భూస్వామి ఉప్పరపాలెం పేదల చిరకాలం నుండి సాగుచేయుచున్న పడుడు భూమిని దౌర్జన్యము చేసి గట్లు పోయించి సాగువారులను బెదిరించి వెళ్ళగొట్టుటకు ప్రయత్నించగా, తమ భూమిని రక్షించుకొనుటకు 4 రోజుల క్రితము భూమిలో వేసిన గట్లను చెదరగొట్ట మామూలుగానే ఉప్పరపాలెంసాగువాళ్లు సాగు చేస్తున్నారు. ఇదితెలిసి భూస్వాము, కొట్టర్లమున వేణు మరికొందరుబంధువులతో దాదాపు 50 మంది తన్నుడు, కటారులు, కర్రలతో ఉప్పరపాలెం సాగువార్ల పైకి దౌర్జన్యంగా బయలుదేరి భూమివద్దకు పోయారు. వీరిని సాగువాళ్లు ఈ విషయం తెలిసినూడ. కొండపల్లి గ్రామంలో లేనందున ప్రతిఘటించి, అరోజు వెళ్ళలేదు. కాని సాగువాళ్లు భూములవద్దకు వెళ్ళవున్నట్లయితే, భూస్వాములకు వీరి సాగువార్లకు పెద్ద సంఘర్షణ జరిగి ప్రాణాలకే ప్రమాదమే ఏర్పడే పరిస్థితి ఏర్పడి వుండేది. ఈ రకంగా ప్రమాదకర దౌర్జన్య పద్ధతులతో ఉప్పరపాలెం సాగువార్లను భూమి నుండి వెళ్ళగొట్టుటకు ప్రయత్నించుచున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితి పేదల కాసు పెంగలేకపోతే ప్రభుత్వం పద్ధతులు పున్నదనే అహంకారముతో ఈ దుష్ట ప్రయత్నాలు చేయుచున్నారని తెలుస్తుంది.

అక్టోబరువిప్లవస్వర్ణోత్సవాన్ని పర్వదినంగా జరపండి

విజయవాడ పట్టణ కమ్యూనిస్టుసమితి పిలుపు

విజయవాడ, అక్టోబరు 27

ప్రపంచంలో తొలి కామిక ప్రభుత్వాన్ని నెలకొల్పి, ప్రపంచంలో శాంతి - అభ్యుదయాలకోసం అంకితమైన సోవియట్ అక్టోబరు విప్లవ స్వర్ణోత్సవాలను పర్వదినంగా జరపవలసినదిగా కోరుతూ విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి సర్వప్రజానీకానికి పిలుపిచ్చింది.

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి విస్తృతసమావేశం మొన్న శ్రీ రామారావ్ అధ్యక్షతన జరిగింది.

సోవియట్ అక్టోబరు మహా విప్లవ 60 వ వార్షికోత్సవాన్ని పట్టణంలోని అన్నిగ్రామాలలో జరపాలని, ఈసందర్భంగా పీడితప్రజలందరినీ ఆలింగనించి ఉత్సాహపూరిత వాతావరణంలో పర్వదినంగా జరపాలని ఈ సమావేశం పిలుపిచ్చింది.

దాదు కొలను ఈ నెల 7 వ తేదీ ఉదయానికి తమ తమ దాదులను అలంకరించి, ఇంటా ప్రతిష్ఠానపరచి చే లిపి, పాల్గొనుటద్వారా యావత్తు ఉత్సవోత్సవంలో పిలిగా పాల్గొని విజయవంతం చేయాలని ఈ సమావేశం పిలుపిచ్చింది.

కార్యక్రమం

7 వతేదీ సాయంత్రం 6 గంటలకు గత వర్షపు పీట కార్యాలయంనుండి ఊరేగింపు బయలుదేరుతుంది. దప్పుల వాయద్యాలు, బ్యాండ్, సాముగరిడీలు, విప్లవ వీధులు మున్నగు పైభాగా రూపాంతో ఈ ప్రదర్శన సాగుతుంది.

మార్క్స్, లెనిన్ చిత్రాలు, ప్రముఖుల విగ్రహాలతో నుత్తి కొడవలి, పాదాక్షరాలతో నలుగురు విప్లవోద్యమ శక్తుల విద్యుదనల, బరుగు దేశాలకు సోవియట్ వేషాలు, జాతీయ విముక్తి ఉద్యమాలకు సోవరిస్తు మహావేషం అందించే తేయాకు మున్నగు వివిధ అంశాలను ప్రతిబింబించే బండ్లు పైభాగ ఈ ఊరేగింపులో ఉంటాయి ఈ మహావేషం అలరిస్తాయనుంది

ఈ కార్యక్రమాన్ని ఆద్యంతమూ సర్వ సాంతంచేయుటకు వివిధ వర్గాలకు చెందిన వివిధ బాధ్యతలు ఇవ్వబడ్డాయి

ఇదే సందర్భంలో విశాలాంధ్ర మహోత్సవ కృషిని పైభాగ సమీక్షించి, నేటిలోగా తీసుకొన్న కోటాను పూర్తి చేయడానికి ఈ మహావేశం కార్యక్రమం తీసుకొన్నది.

అలాగే నవంబరు ఒకటినుండి జరిగే సాహిత్య వారోత్సవాన్ని జయప్రదం చేయడానికి పైభాగ ఈ మహావేశం కార్యక్రమం రూపొందించింది.

చీరాలలో అక్టోబరు విప్లవ స్వర్ణోత్సవం

చీరాల, అక్టోబరు 26

అక్టోబరు విప్లవ స్వర్ణోత్సవాలను నవంబరు 7న జరపాలని ఎపిఆర్ యు. ఎల్. టి. డి. కంపెనీ వర్కర్స్ యూనియన్ చీరాల బ్రాంచి కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

ఈ మహావేశం ఈ నెల 18వ బ్రాంచి యూనియన్ ఆఫీసులో శ్రీ కన్నెం రెడ్డి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో ప్రపంచ సోషలిస్టు రాజ్యమైన భారతదేశ పురోభివృద్ధికి నిజమైన మిత్రదేశంగా వర్ధిల్లుతున్న సోవియట్ విప్లవ 60 వార్షికోత్సవాన్ని నవంబరు 7న జరపాలని ఈ సందర్భంగా అఖిలభారత స్థాయిలో జరుగుతున్న ఈ సమావేశం తీర్మానించింది.

ఊరుకూరులో ఆటలపోటీలు

ఊరుకూరు, అక్టోబరు 28

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా ఊరుకూరు గ్రామంలో సోవియట్ విప్లవ 60 వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ యువజన సంఘం ఆధ్వర్యాన నవంబరు 6 & 7 తేదీలలో ఆటలపోటీలు, నాటకాలపోటీలు నిర్వహించబడినాయి. ఈ పోటీలలో తాలూకా లోని క్రీడాకారులు, కళాకారులు పాల్గొనారు.

పోటీలలో పాల్గొనవలసినవారు ఈ నెల 31 లోపల కార్యదర్శి గ్రామ యువజన సంఘం, ఊరుకూరు మరియు పెనుగొలను కృష్ణాజిల్లా అన్న అడ్రసుకు తెలియజేయాలి.

సాలూరుబస్ స్టాండ్ ప్రమాణీకుల అవస్థ

సాలూరు అక్టోబరు 23

శ్రీకాకుళం జిల్లా సాలూరు మండల అభ్యుదయ కవి నీలకంఠం ఇలా వ్రాస్తున్నారు:

శ్రీకాకుళంజిల్లా సాలూరు బస్ స్టాండు ఇతర రాష్ట్ర ప్రయాణీకుల రద్దీతో కూడి ఉన్నది. ప్రతిరోజూ సుమారు

రేడియో

ఆదివారం అక్టోబరు 29
శక 1889 * కార్తీక 7

విజయవాడ

357.1 (840 కిలోసై)

ఉదయం 6.00 వందేమాతరం. సుప్రభాతం. ప్రసారవిశేషాలు; 6.10 భక్తి రంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 బజారుధరలు; 6.55 విరామసంగీతం; 7.00 తె. వా: 7.15 సంగీత శకలం - సీనియర్లకు; 7.30 అమర వాణి; 7.45 హిందీ పాఠము; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 బొమ్మరిల్లు; 9.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 రంగవల్లి; 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

3.00 హైదరాబాద్ వలె, 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 అంగుళీ ప్రదానం. తోలుబొమ్మలాట; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందము; 6.25 ప్రకటనలు; 6.30 వంట చిట్కాలు; 7.00 తె. వా: 7.15 వెలుగుబాట; 7.30 నరసవినోదిని. సమస్యా పూరణం; 7.45 మన సంస్కృతి ప్రవచనం. ప్రసంగం; 7.50 చిత్ర తరంగిణి; 8.15 మేడులిన్ - హిందీలో కార్యక్రమము; 8.30 ఎమ్. ఎల్. వసంతకుమారి; 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 అంగములు; 9.45 అల్లం కోదేశ్వరరావు. గోటువాద్యం; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం. సుంగళ స్తవన - కార్యక్రమ వివరణ; 6.10 భక్తి రంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 వాద్య గోష్ఠి; 7.00 తె. వా: 7.15 సంగీత శకలం; 7.35 అమరవాణి; 7.45 సుగం సంగీత్; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 ఎమ్. గోపాలకృష్ణ: గాత్రం; 9.00 వాతావరణసూచన - ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 రంగవల్లి; 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - లలిత సంగీతం: 2.10 బాలవినోదం; 3.00 ప్రేమ ఎఱిలు - నాటిక; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 విజయవాడవలె; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా - ఉర్దూ; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యవసాయక విషయాలు; 7.00 తె. వా: 7.15 వెలుగుబాట; 7.30 సమస్యా పూరణం; 7.45 ప్రవచనం; 7.55 విరామ సంగీతం; 8.00 ఆంగ్లం; 8.10 విరామ సంగీతం, 8.15 ఈ మానవుని పాట; 830 చిత్రసీమ; 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే; 9.30 ఆంగ్లమున; 9.45 వి. వలె; 10.00 ఆం. వా: 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

పగలు 5.30 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రం

పగలు 5.30 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.8 మీ. (930 కిలో సై.)

పగలు 5.30 నుండి రాత్రి 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

253 మీ (1180 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 చిత్రపట సీమ 2.10 తె. వా: 2.20 సుగం సంగీత్; 2.30 బజ్జోంకేలియే; 3.00 సమాప్తి.

రాత్రి. 8.00 వర్గం - కథల కార్యక్రమం (హిందీ); 9.00 వయోలిన్; 9.15 ఆం. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము; 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం 6.27 వందేమాతరం, సుంగళ గానము; 6.30 నేటి కార్యక్రమ వివరణ; 6.40 ఆం. వా: 6.45 విరామ సంగీతం; 7.00 తె. వా: 7.15 అంబలి గీతం; 7.30 చిత్రగానం; 8.00 ఆం. వా 8.15 లలితగీతం - గాత్రం; 8.45 అటవిమృగ; 9.00 కథారంగం; 10.00 హిం. వా: 10.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ శెలవుగానీ; 1.00 ఆంగ్లమున; 1.30 ఆం. వా. 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 అఖిల భారత నాటక కార్యక్రమం (తెలుగు); 3.00 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలోసై)

[పగలు 5.30 నుండి 6.05 వరకు]

60.96 మీటర్లపై గూడా)

సాయంత్రము 5.30 ఆంగ్లం; 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ శెలవుదినాలు 7.00 తె. వా: 7.15 మెల్లికై; 7.30 గీత మాలిక; 8.00 ఆంగ్లం; 8.15 ఏ వైద్యశాస్త్ర - గాత్రం; 1.30 ఇతర ప్రాంత సంగీతం; 9.00 ఆం. వా. 9.15 ఢిల్లీ నుండి రిలే. 9.30 ఆంగ్లం; 10.00 పాశ్చాత్య సంగీతం; 10.30 ఆం. వా: 10.35 వాతావరణసూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

కూలిదండుకు సర్వత్రా చురుకుగా సన్నాహాలు

గుంటూరుజిల్లానుండి 360 మంది నమోదు;

కాకినాడ తాలూకా కూలిదండు ప్రచార యాత్రాదళం పర్యటన

విజయవాడ, అక్టోబర్ 28

డిసెంబరు మాసంలో హైదరాబాదులో జరిగే కూలిదండు ప్రదర్శనకు సర్వత్రా సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి.

ప్రదర్శనలో గుంటూరుజిల్లానుండి 360 మంది పాల్గొనడానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తున్నారు

తూర్పుగోదావరిజిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ ఈడా దేవదానం నాయకత్వాన ఒక దళం యేర్పడి కాకినాడతాలూకా గ్రామాలలో కూలిదండు ప్రచారయాత్రసాగిస్తున్నది.

డిసెంబరు మాసంలో కానసరయియుట హైద్రాబాదులో జరిగే కూలిదండు ప్రదర్శనలో పాల్గొనడానికి గుంటూరు జిల్లాలో 360 మంది సంసిద్ధంగావున్నారని గుంటూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బొద్దు కృపానందం తెలియజేస్తున్నారు.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గ సమావేశంలో గుంటూరుజిల్లా తీసుకొన్న కోటా 150 మాత్రమే.

ఇప్పటికి గుంటూరు జిల్లాలో జరిగిన శాఖా మహాసభలు, వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాల నుండి అందిన నమోదారాన్ని బట్టి కూలిదండులో పాల్గొనేవారి సంఖ్య 360 కు పెరిగింది.

గుంటూరు తాలూకా 125, గుంటూరు పట్టణం 50, తెనాలి తాలూకా 50, రేపల్లె తాలూకా 25, బాపట్ల తాలూకా 15, ఒంగోలు తాలూకా 25, నర్సరావుపేట తాలూకా 25, నరసరావుపేట తాలూకా 10, ఎల్లూరు తాలూకా 15, వినుకొండ తాలూకా 10 మంది కూలిదండులో పాల్గొనడానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.

వ్యవసాయ కార్మిక సంఘం నర్సరావుపేట తాలూకా కార్యదర్శి శ్రీ కొప్పుల వీరభద్రం దళం యేర్పడి ప్రచారం సాగిస్తున్నారు.

"రేగ. గంగనాపల్లి, రామేశ్వరం, అచ్చంపేటపురం, గురజాపల్లి, పొన్నంగి, గొర్రిపూడి, గొంప్పాడు, తిమ్మాపురం మొదలైన గ్రామాలలో కూలిదండు ప్రచారం జరిగింది.

రామేశ్వరం గంగనాపల్లి, అచ్చంపేటపురం గురజాపల్లి పొన్నంగి, గొర్రిపూడి, తిమ్మాపురం గ్రామాలలో జరిగిన సమావేశాలలో వ్యవసాయ కార్మికులు పదుల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశాలలో వ్యవసాయ కూలీ మహిళలు కూడ పాల్గొన్నారు.

వ్యవసాయకూలీల సమస్యలను గురించి సాయంత్రం పై సమావేశాలలో ప్రసంగించిన సందర్భంలో అయా గ్రామాలలోని సమస్యలను వ్యవసాయ కూలీల దళం దృష్టికి తెచ్చారు.

గొర్రిపూడిలో చాలకాలంనుండి కాయ చేసుకుంటున్న 30 ఎకరములకు, పొన్నంగిలో పీట్టులేకుండ కో-ఆపరేటివ్ సొసైటీ తరపున 200 ఎకరములకు పట్టాలివ్వాలని, కాకినాడ కోటిపల్లి కాలేజ్ గట్టుకు ఆనుకొని ఉన్న 68 ఎకరముల ఇండ్లకు భూమిని గంగనాపల్లి వ్యవసాయ కార్మికులకు పంపిణీచేసి పట్టాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ అందుకు తగు కార్యక్రమాన్ని తీసుకొని కృషిచేయుటకు నిర్ణయం తీసుకున్నారు.

హైదరాబాదులో జరిగే కూలిదండు ప్రదర్శనలో పాల్గొనడానికి రామేశ్వరం నుండి ఇద్దరిని, గంగానాపల్లి, పొన్నంగి, గురజాపల్లి, తిమ్మాపురం, గొంప్పాడునుండి ఒక్కొక్కరిని పంపడానికి పై సమావేశాలు నిర్ణయం తీసుకున్నారు.

వివిధ గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘాలు ఏర్పాటుచేసి ఉద్యమాన్ని బలపరచవలసి యున్నది. వివిధ ఫార్మాలలో సమావేశాలు జరపాలని వ్యవసాయ కార్మికులు దళాన్ని కోరారు. ఈ కార్యక్రమాన్ని నవంబరు మొదటి వారంలో చేపట్టాలని నిర్ణయించుకున్నారు.

కాకినాడ తాలూకాలో వ్యవసాయ కార్మికుల ఉద్యమాన్ని సంఘటిత పర్చడానికి సంఘం అధ్యక్షులు డా. హాస్పిన్, పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ కొప్పుల వీరభద్రం దళంగా యేర్పడి ప్రచారం సాగిస్తున్నారు.

"రేగ. గంగనాపల్లి, రామేశ్వరం, అచ్చంపేటపురం, గురజాపల్లి, పొన్నంగి, గొర్రిపూడి, గొంప్పాడు, తిమ్మాపురం మొదలైన గ్రామాలలో కూలిదండు ప్రచారం జరిగింది.

రామేశ్వరం గంగనాపల్లి, అచ్చంపేటపురం గురజాపల్లి పొన్నంగి, గొర్రిపూడి, తిమ్మాపురం గ్రామాలలో జరిగిన సమావేశాలలో వ్యవసాయ కార్మికులు పదుల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశాలలో వ్యవసాయ కూలీ మహిళలు కూడ పాల్గొన్నారు.

వ్యవసాయకూలీల సమస్యలను గురించి సాయంత్రం పై సమావేశాలలో ప్రసంగించిన సందర్భంలో అయా గ్రామాలలోని సమస్యలను వ్యవసాయ కూలీల దళం దృష్టికి తెచ్చారు.

గొర్రిపూడిలో చాలకాలంనుండి కాయ చేసుకుంటున్న 30 ఎకరములకు, పొన్నంగిలో పీట్టులేకుండ కో-ఆపరేటివ్ సొసైటీ తరపున 200 ఎకరములకు పట్టాలివ్వాలని, కాకినాడ కోటిపల్లి కాలేజ్ గట్టుకు ఆనుకొని ఉన్న 68 ఎకరముల ఇండ్లకు భూమిని గంగనాపల్లి వ్యవసాయ కార్మికులకు పంపిణీచేసి పట్టాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ అందుకు తగు కార్యక్రమాన్ని తీసుకొని కృషిచేయుటకు నిర్ణయం తీసుకున్నారు.

హైదరాబాదులో జరిగే కూలిదండు ప్రదర్శనలో పాల్గొనడానికి రామేశ్వరం నుండి ఇద్దరిని, గంగానాపల్లి, పొన్నంగి, గురజాపల్లి, తిమ్మాపురం, గొంప్పాడునుండి ఒక్కొక్కరిని పంపడానికి పై సమావేశాలు నిర్ణయం తీసుకున్నారు.

వివిధ గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘాలు ఏర్పాటుచేసి ఉద్యమాన్ని బలపరచవలసి యున్నది. వివిధ ఫార్మాలలో సమావేశాలు జరపాలని వ్యవసాయ కార్మికులు దళాన్ని కోరారు. ఈ కార్యక్రమాన్ని నవంబరు మొదటి వారంలో చేపట్టాలని నిర్ణయించుకున్నారు.

కాకినాడ తాలూకాలో వ్యవసాయ కార్మికుల ఉద్యమాన్ని సంఘటిత పర్చడానికి కూలిదండు ప్రచారయాత్రద్వారా మంచిఅవకాశం ఏర్పడింది

తాలూకాలోని 15 గ్రామాలలో కూలిదండు సమావేశాలు సంతకాల కార్యక్రమం సాగుతున్నవి.

కాకినాడ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ ఈనెల 10 వ తేదీన కాకినాడలోని జగన్నాథపురం లేదుకు వాడలో డా. హాస్పిన్ అధ్యక్షతన జరిగింది

గొర్రిపూడి, గురజానాపల్లి, పొన్నంగి, పర్వతవరం తదితర గ్రామాలనుండి దాదాపు 400 మంది ప్రతినిధులు పాల్గొని మహాసభను జయప్రదం చేశారు.

గ్రామాలలో వి వ్యవసాయ కార్మికుల పరిస్థితులు, బంజర్ల సమస్య, కూలి రేట్లు పెంచుటం తదితర సమస్యలను గురించి హాస్పిన్ వివరించారు.

తాలూకా సంఘం అధ్యక్షులుగా డా. హాస్పిన్‌ను, కార్యదర్శిగా శ్రీ దేవాలప్పాయిని ప్రతినిధులు ఎన్నుకున్నారు. 21 మందితో కార్యవర్గాన్ని కూడ ఎన్నుకున్నారు.

పురుషులకు శ్రీ పుండులు, స్త్రీలకు 10 శేర్ల ధాన్యమంగలో రోజూ కూలి ఇవ్వాలని, తాలూకాలోని వివిధ గ్రామాలలో చౌక డిపోలు తెరవాలని, బంజరు భూములకు పేద వ్యవసాయ కూలీలకు పట్టాలివ్వాలని కాకినాడ మున్సిపాలిటీకి చెందిన పోరంబోకులలో కట్టుకున్న ఇండ్లకు పట్టాలివ్వాలని, కాలేజీ ఉత్పత్తిదారులకు ప్రభుత్వం అప్పులు మంజూరు చేయాలని మహాసభ తీర్మానించింది.

కాంగ్రెసువారి కుయుక్తులు

కాకినాడ తాలూకాలో జరిపితమవుతున్న వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని చూసి కాంగ్రెసు వర్గాలలో కలవరం జనయదేరింది. వ్యవసాయకూలీ ఉద్యమాన్ని దీన్నుటకు కాంగ్రెసువారు కూడ పేరు.

బంజర్ల రక్షణకు తీవ్ర పోరాటం

నూజివీడు తాలూకా బంజరు సాగుదార్ల మహాసభ పిలుపు

[విశాలాంధ్ర విలేకరి]

నూజివీడు, అక్టోబరు 26

బంజరు సాగుదారు తమస్వాధీనంలోని భూములను కాపాడుకొనడానికి అవసరమైన అన్ని పోరాటాలకు సిద్ధపడవలసిందిగా బంజరు సాగుదార్లకు కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా బంజరు సాగుదార్ల చతుర్థ మహాసభ పిలుపిచ్చింది.

ఈ మహాసభ ఈ నెల 21 వ తేదీన కృష్ణాజిల్లా కమ్యూనిస్టు పనిని కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు అధ్యక్షతన జరిగింది.

ఈ మహాసభను ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీగుజ్జారు యల్లా సుందరారెడ్డి ప్రారంభిస్తూ బంజరుభూములకు పట్టాలివ్వాలని, గత 20 యేండ్లుగా సాగించిన ఆందోళన నేటికి సిద్ధించి, పట్టాలివ్వడానికి ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు.

అయితే ప్రాథమ్య ప్రాంతంలోని బంజరు భూములకు మాత్రం పట్టాలివ్వకుండా మినహాయించింది. ఈ విధానాన్ని మార్చుటకు పోరాటం సాగిచేయాలి. బంజరు సాగుదార్లకు వ్యవసాయ అభివృద్ధి పథకాల సౌకర్యం కల్పించేందుకు బడ్జెట్ పద్దులను నిర్మించాలని అయన ఉద్బోధించారు.

డిసెంబరు మాసంలో హైదరాబాదులో జరగన నత్ర మొదటి జరుగనున్న కూలిదండు ప్రదర్శన ప్రాముఖ్యతను వివరిస్తూ, 2 కోట్ల మందిగా ఉన్న వ్యవసాయ కార్మికుల పనిస్థితులను దృష్టిలో చేయడం తగదని ఈ ప్రదర్శన ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించాలని అయన తెలిపారు.

కూలిదండు మహాసభపై సాగిన చర్చ కాలం సేకరించి, ప్రదర్శనకు వందలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

పని ప్రారంభంలో జాలూరా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ తలపాలి జగన్నాథరావు బంజరుసాగుదార్ల మహాసభ ప్రాముఖ్యతను వివరించారు.

నిరాశ్రయులు శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగిస్తూ, అడవి భూములందున్నవారి పంచలాది ఎకరాలను భూస్వాములకు కట్టబెడుతున్న ఈ ప్రభుత్వం పేదలు సాగుచేస్తున్న బంజరు యివ్వకుండా అడవులలో కలపనరకానికి చేస్తున్న ప్రయత్నాలను బహుముఖంగా పోరాటాలు జరిపి ఎదుర్కొనాలని, సాగుకు లాయకైన బంజర్లను అక్రమించు కొనడానికి పేదలు వెంటనే పూనుకోవాలని అయన ఉద్బోధించారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ బొద్దు దేవసుందరరావు ప్రసంగిస్తూ, బంజరు అక్రమణకు వ్యవసాయ కార్మికులు సిద్ధం కావడమే ఈ సంఘం కోర్కెలకు అనుకూలమని అన్నారు.

నూజివీడు తాలూకాలోని పేద రైతులు, వ్యవసాయ కూలీలు 15, 20 యేండ్ల నుండి 15 నేల ఎకరాలను సాగుచేస్తున్నారు. వీరికి పట్టా లివ్వాలని అనేక సందర్భాలలో ఆందోళన సాగిస్తున్నా ప్రభుత్వం మంచి సాయం దూసి జాప్యం చేస్తున్నది.

ఆలానే ఇప్పటికి సాగు గడువు యిచ్చిన హామీలను వ్యక్తి చేస్తి పాలకార్లు అక్రమణలోని బంజర్లను తిరిగి అడవులలో కలపడానికి ప్రయత్నిస్తున్నది. కోటపాడు సాగుదార్ల అక్రమణలోని పేదలకు పట్టాలను ప్రభుత్వం వేగం చేసింది. 1961 లో నిర్మించిన నిమ్మలూరు నల్లేయించి రాళ్ళపాడు కట్టలు, తక్కిన ప్రాంతాలలో యిచ్చిన రెవెన్యూ బంజర్లకు పట్టాలివ్వగానే వీరు పన్నులనే పాలుతో ఆ భూములను అమ్ముకోవడానికి ప్రభుత్వం సన్నగడ పన్నుతున్నట్టు తెలుస్తున్నది. అందుచే ప్రభుత్వం తక్షణమైన విధానానికి వ్యక్తి చెప్పి వెంటనే ఈ భూములకు పట్టా లివ్వాలని మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

పాగుదార్లు తమ స్వాధీనంలోని భూములను కాపాడుకొనడానికి ఎటువంటి పోరాటానికైనా సిద్ధం కావాలని మహాసభ హెచ్చరిక చేసింది.

నూజివీడు తాలూకాలో ఈ యేడాది అనావృష్టివలన ఏర్పడిన క్షామపరిస్థితి గుర్తుంది నూజివీడు తాలూకాను తక్షణ మే కరువు ప్రాంతంగా ప్రకటించి వెంటనే కరువు నివారణ చర్యలు తీసుకోవలసిందిగా ఈ మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

దక్షిణ వియత్నాంప్రజల జాతీయవిముక్తి పోరాటానికి సంఘీభావం తెలుపుతూ మరో తీర్మానం చేశారు.

బంజరు సాగుదార్ల సంఘానికి అధ్యక్షులుగా శ్రీ తలపాలి జగన్నాథరావు. కార్యదర్శిగా శ్రీ బొద్దుదేవసుందరరావు ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు చుట్టుగుంట సిద్ధానియేలు, పాలపర్తి రామయ్య, సహాయకార్యదర్శులుగా శ్రీయుతులు సుగుణాల పర్వతేశ్వరరావు, బుడేటి కృష్ణమూర్తి యెన్నికయ్యారు. 38 మంది సభ్యులతో మహాసభ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొంది.

బుడికొండ నుండి సర్వులకు కో-ఆప్షన్ చేసుకొనడానికి కార్యవర్గానికి మహాసభ అధికారమిచ్చింది.

సవరణ

12.10.1967 గురువారం విశాలాంధ్ర దినపత్రికలో 5 వ పేజీలో పేరుపల్లి తండాలపై కాంగ్రెస్ గూండాల దాడిన శీర్షికలో, అసు వారలు దురుద్దేశపూర్వక శ్రీయుత బాణీ రంగారావు పేరు పాలపాన గ్రామస్థులని. పేర్కొనబడ్డ రాజన్న కృష్ణాలను ఇంగితపర్చి వారిలో శ్రీయుత బాణీ రంగారావు ఒకడు. కనుక తప్పు పాలుపడిన చింతిస్తున్నామని తెలియజేస్తున్నాం. పాఠకులు గమనించగోర్తాం.

మోరిగ్రామసర్పంచ్ దౌర్జన్యం

బాలింతరాలిపై చేయిచేసుకున్న ఉదంతం

మోరి, అక్టోబరు 20

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా మోరి గ్రామం సర్పంచ్ శ్రీ ముప్పర్తి సత్యనారాయణమూర్తి పంచాయతీ ఎక్స్టెన్షన్ అధికారితో కలసివెళ్ళి గ్రామంలో కిరాణాషాపు పెట్టుకొన్న తమ్మిన సూర్యనారాయణరావు పన్ను కట్టమని అడగాడు అయన తా నిదివరకే పిల్లకలకట్టడం పన్ను కటానని ఇంతవరకూ రశీదు ఇవ్వలేదని చెప్పగా తమకు పన్ను జరూరేలేదు గాబట్టి మరలా కట్టమని ఒత్తిడిచేసి చివరకు శ్రీ సూర్యనారాయణను సర్పంచ్ కొట్టాడు. అడ్డు వచ్చిన అతని భార్యను బాలింతరాలని కూడా కొట్టాడు. ఈ దౌర్జన్యాన్ని ప్రజలు గర్హిస్తున్నారు.

వసూలైన పంచాయతీ పన్నులు జమకు రాకపోతే సర్పంచ్ తగిన దస్యాన్ని చేయవలసి గాని ఇలా దౌర్జన్యం జరపటాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారు (వి వి.)

చుండూరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ అక్రమ చర్యలు

చుండూరు, అక్టోబరు 26

నల్లగొండజిల్లా చుండూరు గ్రామ సబ్ ఇన్‌స్పెక్టర్ అక్రమ దర్యాప్తు ఖండిస్తూ వీటిపై వెంటనే దర్యాప్తు జరిపి దర్యాప్తు గ్రామాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జి. నారాయణరావు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

నల్లగొండజిల్లా చుండూరు గ్రామంలో ప్రతి శుక్రవారం వంత జరుగుతుంది. ఇటీ వంతలో చుట్టుపట్ల గ్రామాల ప్రజలు వారు ఇంటి అవసరాలకోసం ఏదైన ఒక సరుకు పట్టుకొచ్చి విక్రయించి వాండ్లకు అవసరమున్న వస్తువులు కొనుగోలు చేసుకొని పోతుంటారు. అదే విధంగా ఈ నెల 13 శుక్రవారంనాడు చుట్టుపట్ల గ్రామాల రైతులు నియ్యం తీసుకొని వెళ్ళుతున్నారు. శ్రీయుతులు లక్కిలేని గూడెం యాదమల్లయ్య, సాయిపాయయ్య, గుండేపల్లి కమ్మరి మల్లయ్యవగైరా మొత్తం 12 మంది రైతులదగ్గర నియ్యం చుండూరు పోలీసు ఇన్‌స్పెక్టర్ అడ్డు చేసి "మీ వద్ద రైసన్సులేదు" అని 12 మంది రైతులను పోలీసు కస్టడీలో వుంచారు. అదేరాత్రి కొంతమంది గ్రామపెద్దలు పోయి "యిది చాలా అన్యాయం యిట్లా చేయటం మంచిదికాదు. వదిలిపెట్టండి" అని అడిగితే ఎవరినీ వదలకుండా తనయొక్క కస్టడీలోనే వుంచుకొన్నారు. ఈ నెల 14 న స్థానిక కాంగ్రెసు కానసరయ్యకు ఏ. గోవర్ధన్‌రెడ్డి ఉ.9 గంటలకుమందూ వారా, రైతులు ఈ విషయం మోరపెట్టుకొనగా వారు సబ్ ఇన్‌స్పెక్టర్ తో మాంతనాలాడి బయటికి వచ్చి మీరు అంతా కలసి, శివందరూపాయలు యివ్వండి. మి మ్ము లను వదలిపెడతారు. అని అడిరోజు నల్లగొండకు వెళ్లిపోయినారు రైతులు "మా వద్ద ఒక నయా పైసకూడ లేదు. మేము బ్రతకలమే దాలా కష్టంగా వున్న"దని ఎవరితో చెప్పుకొన్నా లాభంలేక. ఆ నియ్యం వదలిపెట్టి వారి వారి గ్రామాలకు చేరుకొన్నారు. ఈ నెల 16 వ తారీఖున రైతుల వద్ద తీసుకున్న నియ్యం ఈ సబ్‌ఇన్‌స్పెక్టరు మంచుకొండ శివలింగయ్యతోటి చిక్కబుంచుకొని మొత్తం రు. 100 లు వసూలు తన స్వంత అవసరాలకింద వినియోగించుకొన్నారు.

ఈ విధంగా సబ్‌ఇన్‌స్పెక్టరు అక్రమ దర్యాప్తు అంతులేనిదా వుంది. వీటిని వెంటనే అరికట్టాలని కోరుతున్నాము.

చింతపల్లి బంజరు రైతులపై కాంగ్రెసువారి అమానుష చర్యలు

కమ్యూనిస్టు కార్యకర్తలపై దొంగకేసులు బనాయింపు. అరెస్టులు; సోవాలు

చింతపల్లి, అక్టోబరు 24

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకా చింతపల్లి గ్రామంలో తమ స్వంత పొలంలో పజ్జకంకిని ఏరుకొన్న రైతులపైనా వారికి సహకారమిచ్చారనే సాకుతో 12 మంది స్థానిక కమ్యూనిస్టు కార్యకర్తలపైనా కాంగ్రెసు భూస్వాములు పోలీసుల మద్దతుతో అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయిస్తున్నారు.

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకా చింతపల్లి గ్రామంలో భూమి లేని పేద రైతులు, వ్యవసాయ కార్మికులు శ్రీయుతులు వనమాల కందయ్య, వనమాల కిష్టయ్య, మున్నగు వారకొండు సుమారు 10 యకరాల బంజరాయి భూమిని సాగు చేసుకుంటూ వస్తూంటే దర్యాప్తు పెట్టుకున్నారు.

చింతపల్లి సమితి అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పల్లారెడ్డి గతఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బ్యూరకత దళంగా పనిచేసిన ఏ. వి. రామ్మూర్తిదగ్గరికి ఆ భూమిని తనదేనన్నాని ప్రయత్నం చేస్తూ దరఖాస్తు పెట్టింది. ఆ భూమిని బ్యూరకతదళంవేర సాగు చేయించుకుంటూ వారికి ప్రయత్నింపగా, రైతులు అడుగు పాగివ్వలేదు.

సాగుదార్లు ఆ పొలంలో నజ్జకట్టడం వేసుకోగా ఆ పైపుకు దక్కనీయకుండా కాజేయాలని పల్లారెడ్డి కుట్ర పన్నాడు. ఈ కుట్రను కనిపెట్టిన రైతాంగం తమ వంటచేరో సమకంకి తాము ఏరుకొన్నారు.

తమ ఆటను సాగనన్న కనితో ఈ కాంగ్రెస్ పెత్తందారు డి. యస్. పి. శేషారాంరెడ్డి తదితర పోలీసు అధికారులతో మంతనాలాడి 12 మంది రైతులపైనా, వారికి విప్లవోద్యమదారనే సాకుతో స్థానిక కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలపైనా దొంగకేసులు బనాయించి అరెస్టులు చేయించుతున్నారు.

శ్రీయుతులు వనమాల కిష్టయ్య, పొట్లు జంగయ్య, ఎర్రా రాములు, వాకిటి రాములు, వాకిటి లక్ష్మయ్య, మదాసు, వనమాల పుల్లయ్య, పులిక రమ్మాలు, వనమాల కాంతయ్య, కిలం సిద్దయ్య, తెల్లపిన జంగిలు మున్నగు 50 మంది వ్యవసాయ కార్మికులు దోపిడీ చేశారని ఇజ్జత్ కేసు 375 పిక్స్ క్రింద అక్రమకేసు బనాయించి అరెస్టులు ప్రారంభించారు.

పోలీసు జులుం

పోలీసులు పై నుదహరించిన రైతుల ఇండ్లలో తొరబడి వారి ఇతర భూములో పనుచున్న నక్కలంకి స్వాధీనం చేసుకున్నారు.

పైరైతులు గత నెలలో నల్లగొండ జిల్లా కలెక్టరు దేవరకొండ వచ్చిన సందర్భంలో తమకు జరుగుతున్న అన్యాయాలనుగురించి విన్నవించుకున్నారు. తహశీలుదారు సమక్షంగా విచారణజరిపి వాస్తవంగా భూములపై జరిగిన నష్టాలను వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టరు ఆదేశించారు.

కాని కాంగ్రెస్ నాయకులు పల్లారెడ్డి, గడ్డంవల్లి నారాయణరెడ్డి ప్రభృతులు తమ చెప్పుచేతుల్లోవున్న పోలీసు అధికారులను రైతులు పైకి ఎగదోసి అక్రమ కేసులు బనాయించడం, అత్యాచారాలు జరపడం పరిపాటి అయిపోయింది.

ప్రభుత్వ అధికారులు వెంటనే జోక్యం కల్పించుకొని కాంగ్రెస్ నాయకులు, పోలీసుల అక్రమ చర్యలను అరికట్టి, రైతాంగానికి భద్రత కల్పించాలని గ్రామంలో శాంతి భద్రతలను రక్షించాలని దేవరకొండతాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. రామకర్మ రిమాండ్ చేస్తున్నారు.

సేలు బ్రూకు అధికార్ల అక్రమ వసూళ్ళు

ఆళ్ళగడ్డ చిల్లర వర్తక సంఘ కార్యదర్శి ఖండన

ఆళ్ళగడ్డ, అక్టోబరు 26

అనంతపురంజిల్లా ఆళ్ళగడ్డ చిల్లరవర్తక సంఘం కార్యదర్శి శ్రీ టి. రాల సుబ్బయ్య ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

బస్సులలోనూ, కార్లలోనూ, యితర వాహనాలలో (లారీలు, బోట్లు మినహా) ప్రయాణం చేస్తూ సరుకులను తీసుకొనివెళ్ళేటప్పుడు, పారము X తీసుకోపోవలసిన అవసరంలేదని ఈ విషయాలను పాటించని యితర క్రింద పేర్కొన్నట్లు అధికారులకు ఆదేశములు వెళ్ళినవి. అలా ఎవరయినా చెక్‌పోస్టులవద్ద సేల్సుటాక్స్ అధికారులు అనే X పారము కావాలని నిర్బంధిస్తే దారిలో దిగ్బంధీలుగా మారి అనంతపురం కమర్షియల్ టాక్సు డిప్యూటీ కమిషనర్ వర్తకసంఘ సమావేశంలో హామీయిచ్చారు.

కడపజిల్లా సైదుపురం చెక్‌పోస్టు అధికారులు ఆ నియమాలను తొక్కిపెట్టి పాటించటం లేదు. చెక్‌పోస్టువద్ద బస్సులను నిర్దాక్షిణ్యంగా అవి సరుకులను పారము లేకనే కారణంగా జాప్యాలను పరించి వెంటనే వసూలు చేస్తున్నారు. కాయకొన్న సరుకులకు రిజిస్టాలు వసూలుచేస్తూ తక్కువ సరుకు ప్రయాణిస్తుంటే సరుకు పట్టుకొని వసూలు చేయడమేగాక సరుకు నిలువ చేసుకొని పోతున్నారు. అదే విధంగా ఈ నెల 13 శుక్రవారంనాడు చుట్టుపట్ల గ్రామాల రైతులు నియ్యం తీసుకొని వెళ్ళుతున్నారు. శ్రీయుతులు లక్కిలేని గూడెం యాదమల్లయ్య, సాయ

భారత, పాక్ సర్వ సేనాధుల చర్చల ముగింపు

జనరల్ కుమారమంగళం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ అక్టోబర్-26

పాకిస్తాన్ సర్వసేనానితో చర్చలు జరిపిన అనంతరం భారత సర్వసేనాని శ్రీ పి. సి. కుమారమంగళం నేడిక్కడకు తిరిగివచ్చారు. ఈసందర్భంగా ఉభయదేశాల రాజధానులలో ఒకేసారి సంయుక్త ప్రకటనలను విడుదల చేశారు.

గత సెప్టెంబరు నూనంలో న్యూఢిల్లీలో జరిగిన సమావేశంనుండి ఉభయ దేశాల సర్వసేనానులు పరిస్థితిని సమీక్షించారని యీ సంయుక్త ప్రకటనలో తెలియచేశారు.

ఉభయ దేశాల సరిహద్దులలో శాంతి యుత పరిస్థితుల నెలకొల్పడానికి తగు చర్యలు తీసుకోవాలని యీ సమావేశంలో నిశ్చయించిన విషయం పాఠకులకు విదితమే.

అవసరమైనప్పుడుఉభయదేశాలకు సంబంధించిన విషయాలపై చర్చలు జరిపేందుకు ఉభయ దేశాల సర్వసేనానులు అప్పుడప్పుడు సమావేశం జరుగాలన్న ఒప్పందానికి అనుగుణంగా యీ చర్చలు జరిగాయని యీ సంయుక్త ప్రకటనలో తెలియచేయబడింది.

జనరల్ కుమారమంగళానికి, నైతిక శక్తిహారాలజైకెడర్ మేజర్ జనరల్సర్ తాక్ సింగ్, సహాయపడారు. పాకిస్తాన్ సర్వసేనాని, జనరల్ ఎ. యం. యహయాఖాన్ ఆహ్వానంమీదట శ్రీ కుమారమంగళం యీ పర్యటన జరిపారు.

పదుచ్చేరి స్పీకర్ పై అవిశ్వాసతీర్మాను ఓటమి

పుదుచ్చేరి, అక్టోబరు 26

పుదుచ్చేరి శాసనసభ స్పీకరు శ్రీ మణ్మాగంపు ఆ పదవినుండి తొలగించాలని ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం నేడు వీగిపోయింది.

తీర్మానానికి వ్యతిరేకంగా 18 మంది కాంగ్రెస్ సభ్యులు, అనుకూలంగా 9 మంది ప్రతిపక్ష సభ్యులు ఓటు చేశారు. డిప్యూటీ స్పీకరు శ్రీ ఎ. యన్. పురుషోత్తమన్ అధ్యక్షతవహించారు.

తీర్మానం వీగిపోయినట్లు ప్రకటించబడిన అనంతరం శ్రీ మణ్మాగం తన స్థానం అధిష్ఠించి సభను నిరవధికంగా వాయిదావేశారు.

'హిందూ' పత్రిక లాక్ఔట్ ప్రకటన

సిబ్బంది సమ్మెకొనసాగింపు

మద్రాసు, అక్టోబరు 26

గత మంగళవారంనుండి సిబ్బంది సమ్మె చేస్తున్న దృష్యా స్థానిక ఇంగ్లీషు దినపత్రిక 'హిందూ' యాజమాన్యం నేటి మధ్యాహ్నం లాకౌట్ ప్రకటించింది.

లేబరు కమిషనర్ నేడు ఏర్పాటుచేసిన సంప్రతింపులు విఫలమయ్యాయి.

26 శాఖం టోనునను దిమాండు చేస్తూ సిబ్బంది సమ్మె చేస్తున్నది యాజమాన్యం అందుకు అంగీకరించలేదు

28వ తేదీన మణిపూర్ లో హర్తాళ్

రాష్ట్రపతి పాలనకు నిరసనగా

ఇంఫాల్, అక్టోబరు 26

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించినందుకు నిరసనగా అక్టోబరు 28 న మణిపూర్‌లో హర్తాళ్ నిర్వహించబడుతుందని ఐక్య శాసనసభ పార్టీ నాయకుడు శ్రీ సలామ్ తోంబీ నేడు ప్రకటించారు.

ఆయన నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ యీ విషయం చెప్పారు.

మణిపూర్ అంతాబంద్ చేయాలని మేము ఆలోచిస్తున్నాం," అని ఆయన అన్నాడు.

మణిపూర్ మంత్రివర్గాన్ని, రాష్ట్ర శాసన సభను నష్టపోయేలు చేసిన కేంద్ర ప్రభుత్వ చర్య "బాల దాడుణమని అభివర్ణిస్తూ తిరిగి ప్రభుత్వాన్ని యేర్పాటు చేసేందుకు అసెంబ్లీలో ఐక్యసంఘటన పార్టీకి మెజారిటీ వున్నదనీ, మధ్యంతర ఎన్నికలతోనవసరం ఏనవాలనైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నామని తెలిపారు.

నాజర్ కు సోవియట్ ప్రధాని సందేశం

పశ్చిమాసియా పరిస్థితిపై

కైరో, అక్టోబరు 26

పశ్చిమాసియా పరిస్థితిపై సోవియట్ ప్రధానమంత్రి అలెక్సీ కొసిగిన్ పంపిన అత్యవసర సందేశం ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్‌కు నేడుఅందజేయబడింది.

కైరోలోని సోవియట్ రాయబారి పెద్ది నోగ్రాకోవ్ నేడు నాజర్‌ను కలుసుకొని ఆ సందేశాన్ని అందజేశారు.

కైరోలోని భారత్ రాయబారి అప్పా ఎంత్ నేడు రక్షణ డిప్యూటీ విదేశాంగ మంత్రిని కలుసుకొని పశ్చిమాసియా తాజా పరిణామాలపై చర్చించారు.

కమ్యూనిస్టుమంత్రుల రాజీనామాల ఉపసంహరణ

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిర్ణయం

లక్నో, అక్టోబరు 26

మూలిపోవడానికి సిద్ధంగావున్న ఐక్యసంఘటన ప్రభుత్వం రక్షింపబడిందనీ, ముఖ్యమంత్రి ప్రకటన సంక్షోభాన్ని తప్పించి వేసిందని కార్యదర్శివర్గం తెలిపింది

ఇలాంటి సంక్షోభాలను యెదుర్కోవడానికి వీలుగా ప్రభుత్వంలోని అన్ని పార్టీలు సంకుచిత ప్రయోజనాలు వదలివేసి, ఎలాంటి మినహాయింపులు లేకుండా కనీస కార్యక్రమాన్ని అమలుపరచడానికి సిద్ధంగావలసిందిగా పిలుపు నిచ్చింది.

ఆహారధాన్యాల నిల్వచేయడానికి ధాన్య పేళరణ, గ్రామీణవర్గ ప్రయోజనాలు రక్షించడానికి వీలుగా యింతవరకు కాంగ్రెస్ అనుసరించిన యజమానులఅనుకూలకార్మిక విధానాన్ని మార్చడం భూమిలేని పేదలకు, పేద రైతులకు భూమి పంపిణీ చేయడం, మైనారిటీ ప్రజలను రక్షించడం లాంటి పరిష్కరించబడని సమస్యలను తీర్చడానికి సత్వరమే చర్యలు తీసుకొనవగలరని భావిస్తున్నామని కార్యదర్శివర్గం తెలిపింది.

కనీస కార్యక్రమం అమలుపరచడానికి పార్టీ కృతనిశ్చయంతో సహకరించగలదని తెలిపింది

రమేష్‌సిన్హా, బెనర్జీ ప్రభృతుల హర్షం

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభం పరిష్కారం అయినందుకు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ రమేష్‌సిన్హా పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. యమ్. బెనర్జీ హర్షం వెలిబుచ్చారు.

యస్. యస్. పి నాయకుడు శ్రీ యాదవ్ పత్రికలవారితో ప్రసంగిస్తూ భూమిపై మినహాయింపు సూత్రప్రాయంగా అంగీకరించడమే కాకుండా, దానిని అమలు పరచడానికి చర్యలు తీసుకోబడ్డాయని అన్నారు.

భూమిపైను పూర్తిగా మినహాయించడానికి చర్యలుతీసుకోబడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

బాడంగి సమితి ఉపాధ్యాయుల దుస్థితి

జూలైనుండి జీతాలులేనివైనం

బొబ్బిలి, అక్టోబరు 26

శ్రీకాకుళంజిల్లా బాడంగి సమితిలోని ఉపాధ్యాయులకు జూలై మాసం నుండి వేతనాలు ముట్టలేదు. ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా వుంది.

సమితిలోని ఉపాధ్యాయుల జనరల్ కౌన్సిల్ అక్టోబరు 25 న శ్రీ ఎ. వి గోపాలస్వామి అధ్యక్షతన సమావేశమై పరిస్థితిని సమీక్షించింది. నవంబరు 1 వ తేదీలోపు వేతనాలను మొత్తంగా చెల్లించని పక్షంలో నవంబరు 6 నుండి సమ్మె చేయాలని తీర్మానించాడు. పరిస్థితి యింకా విషమించకుండా తోడ్పడం చేసుకోవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రికి, పంచాయతీరాజ్ మంత్రికి, విద్యామంత్రికి, విద్యాశాఖ డైరెక్టరుకు ఇంకా పలువురకు టెలిగ్రాంలు పంపారు.

గన్నవరంలో 650 ట్యూబెక్టమీ ఆపరేషన్‌లు

విజయవాడ, అక్టోబరు 26

గన్నవరంలో నెంకొల్పబడిన ట్యూబెక్టమీ కేంద్రంలో యింతవరకు 650 మందికి శస్త్ర చికిత్స చేయబడినట్లు నేటి రాత్రి అధికార యంత్రంగా ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యసర్వీసులు, కుటుంబ నియంత్రణ డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ డి. రామచంద్రరావు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పై విషయం తెలిపారు.

ఎస్.ఎస్.పి మంత్రుల రాజీనామాలు ఉపసంహరించినట్లే

రామ్‌సేవక్ యాదవ్ ప్రభృతుల ప్రకటన

లక్నో, అక్టోబరు 26

ఎస్. ఎస్. పి. మంత్రులు రాజీనామాలను ఉపసంహరించినట్లు, భావించాలని ఉత్తర ప్రదేశ్ శాసన సభలోని యస్. యస్. పి. పక్షనాయకుడు శ్రీ ఉగసేన్, అఖిల భారత సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామసేవక్ యాదవ్ నేడిక్కడ అన్నారు.

వారుఉభయులు సంయుక్తంగా ఒక ప్రకటనచేస్తూ ఒక కారణంమీద యస్.యస్. పి. మంత్రులు రాజీనామా యివ్వారనీ. రాజీనామా యివ్వవలసి వచ్చిన కారణాలు ప్రస్తుతం పరిష్కారమైనవి కాబట్టి రాజీనామాలు గూడా లేనట్లేనని అన్నారు.

కుటుంబనియంత్రణ ఆపరేషన్లు

పెద్దకాలి, కొత్తూరు పంచాయతీ సమితులలో

పెద్దకాలి, అక్టోబరు 26

ఈనెల 23 నుండి 25 వరకు ఇక్కడ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. సమితి బి. డి, వో. జిల్లా కలెక్టరు, జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణలో ఈశిబిరం నడుపబడింది. ఈ రోజు నుండి మూడు రోజుల వరకు కొత్తూరు సమితిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయబడునని శ్రీకాకుళం జిల్లా ప్రణాళికాధికారి అధికారి తెలియజేశారు. జిలా కలెక్టరు, రెవిన్యూ అధికారులు కొత్తూరు సమితిలో 1000 కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుటకు ప్రయత్నిస్తున్నారు.

తూర్పు కృష్ణా ఎస్. జి. ఓ. సంఘ ఎన్నికలు

మచిలీపట్నం, అక్టోబరు 27

తూర్పు కృష్ణా ఎస్. జి. ఓ. అసోసియేషన్ సాంవత్సరిక సభ ఈ నెల 22 వ తేదీన మచిలీపట్నంలో ప్రదేశ్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు అధ్యక్షతన జరిగింది.

ఈ సభలో శాసనసభ్యులు శ్రీ బాపిలాల గోపాలకృష్ణయ్య ప్రారంభోపన్యాసంచేస్తూ ఉద్యోగుల కనీస కోర్కెల సాధనకు తన కోడ్పాటు ఉంటుందని తెలిపారు.

శ్రీ ఎ. శ్రీరాములు ప్రసంగిస్తూ ఉద్యోగుల కనుగుణత్వం రిమాండ్‌ను గురించి, పేకమిషన్ నివేదికను గురించి వివరించారు.

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. యస్. సోమయాజులు ప్రదేశ్ పెట్టిన కార్యదర్శి నివేదికను సభ ఆమోదించింది.

నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ జి. యస్. నరసాయిదేవు. ఉపాధ్యక్షులుగా శ్రీ వి. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. వి. యస్. సోమసుందరులు, సహాయ కార్యదర్శులుగా శ్రీ యతుకుల యం. రామకృష్ణారావు, కె. వి. ఎస్. ప్రకాశరావు, అప్పల రాజు కోశాధికారిగా శ్రీ టి. పాపారావు ఎన్నుకయ్యారు.

మద్రాసులో అమెరికా రాయబారి బౌలు

మద్రాసు, అక్టోబరు 26

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై, అమెరికా రాయబారి చెస్టర్‌బౌల్స్ నేటి సాయంత్రం ఉదకమండలంనుండి ఇక్కడికి వచ్చారు. ఉదకమండలంలో అమెరికా సమాచారశాఖ ఆధ్వర్యాన నడుపబడిన సదస్సులో పాల్గొన్నారు.

జీవనవ్యయంతో కనీసవేతనాల సమన్వయం

పంజాబ్ పాలక పక్షం నిర్ణయం

చండీఘర్, అక్టోబరు 25

పంజాబ్ ఐక్యసంఘటన ప్రభుత్వ విధాన నిర్ణయ సమన్వయసంఘం నేటి సాయంకాలం జరిపిన సమావేశంలో రాష్ట్రంలోని పారిశ్రామిక కార్మికుల కనీస వేతనాలను జీవన వ్యయ ప్రమాణంతో అనుసంధానపరిచే విషయంలో రాష్ట్ర శాసనసభ తదుపరి సమావేశంలో ఒక బిల్లును రూపొందించాలనిగా నిర్ణయించింది.

సమావేశానంతరం ప్రతినిధులతో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్, ఏ పరిశ్రమద్వారా కిష్టపరిస్థితి నెదుర్కొంటుందని ప్రభుత్వం అభిప్రాయపడితే అట్టి పరిశ్రమను ఈ బిల్లునుండి మినహాయించుటానికి ప్రభుత్వం అధికారం గల్గి ఉంటుందని తెలిపాడు.

రాష్ట్ర శాసనసభ వచ్చే సమావేశం నవంబరు 22 న జరగబోతోంది కాబట్టి కనీస వేతనాలను జీవనవ్యయంతో అనుసంధానం జరిపే విషయంలో ఒక అభిప్రాయాన్ని ఖరారుచేసే ఎత్నేలేదు అయిన చెప్పారు.

ఈ బిల్లును తయారుచేయాల్సిందిగా న్యాయసలహాదారుకు తాను తెలియ పరుస్తున్నానని ముఖ్యమంత్రి తెలిపారు.

సత్యపాల్ డాంగ్ నిర్ణయం: స్వార్థపర వర్గాల జోక్యానికి నిరసన

చండీఘర్, అక్టోబరు 26

జీవన వ్యయసూచీతో వేతనాలను జోడిస్తూ పారిశ్రామిక కార్మికుల వేతనాలు పెంచడానికి శాసనం చేయడానికి పంజాబ్ ఐక్యసంఘటన ప్రభుత్వ సమన్వయ కమిటీ తీసుకున్న నిర్ణయం చాలా పెద్దతప్పు అని పంజాబ్ ఆహారమంత్రి శ్రీ సత్యపాల్‌డాంగ్ నేడిక్కడ అన్నారు.

ఈ నిర్ణయం నిన్న రాత్రి తీసుకోవడింది.

పెంచిన వేతనాలు చెల్లింపుకుండియే పర్యవసిస్తాయి మినహాయించడానికి ప్రభుత్వానికి అధికారం యిచ్చేందుకు వీలు కలిగించే బిల్లుకు తాను పూర్తిగా వ్యతిరేకనని ప్రతి దశలోనూ దీనిని అడ్డుకొనగలనని ఆయన అన్నాడు.

ఈ నిబంధనను తొలగించడానికి స్వార్థపరవర్గాలు కారణమని అన్నాడు.

సభలు-సమావేశాలు

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈనెల 30 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై 31 వ తేదీ సాయంకాలంవరకు జరుగుతుందని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వేముల పల్లి శ్రీకృష్ణ ప్రకటిస్తున్నారు.

సమావేశం గుంటూరులోని జిల్లాపార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ నూతన కార్యవర్గం ఎన్నికల పందర్భంగా ఈ నెల 28 వ తేదీ సాయంత్రం శ్రీ కె. దర్మరాజు అధ్యక్షతన విజయవాడలో న్యూఇండియా హోటల్ సెంటరులో బహిరంగసభ జరుగుతుంది

ఈ బహిరంగసభలో శ్రీయుతులు ఆర్. వి. మూర్తి, గొట్టిపల్లి సన్న, కె. రోశయ్య, పండిత వెంకటస్వామి ప్రసంగిస్తారు

* * *

వరంగల్ జిల్లా: మానుకోట తాలూకా కమ్యూనిస్టు సమితి అత్యవసర సమావేశం నవంబర్ 5 వ తేదీ ఉదయం 9 గంటలకు మానుకోటలో జరుగుతుంది. శాసనసభ్యులు శ్రీ తీగలసత్యనారాయణరావు సమావేశంలో పాల్గొంటారు.

ఏలూరు బ్యాంక్ ఎంప్లాయీస్ సమన్వయ కమిటీ ఎన్నిక

ఏలూరు, అక్టోబరు 27

పట్టణంలోని వివిధ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగుల సమన్వయకమిటీ సమావేశం కేవరపల్లి ఆంజనేయులు నేతృత్వంలో ఈనెల 27న జరిగింది.

సమావేశానికి శ్రీ నాగరాజు అధ్యక్షత వహించారు.

సమావేశంలో పట్టణబ్యాంకు ఎంప్లాయీస్ సమన్వయ కమిటీకి ఎన్నికలు జరిగినాయి. అధ్యక్షులు శ్రీ హరిగోపాల్ (సంఘాట్ నేషనల్‌బ్యాంకు) ఉపాధ్యక్షులు, శ్రీ పీపా పాటి చిరంజీవరావు (కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు) ప్రధానకార్యదర్శి శ్రీ వి. నరసింహారావు (ఇండియన్‌బ్యాంకు). సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (ఇండియన్ బ్యాంకు) కోశాధికారి శ్రీ ఎ. సుబ్బారావు (కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు) మరి కొందరు కార్యవర్గ సభ్యులతో సమన్వయ కమిటీ ఏర్పాటు జరిగింది. (వి. వి)

సవరణ

అక్టోబరు 28 వ తేదీ గురువారం పత్రికలో, గరు యిజమానుల మొండివైఖరి అనే శీర్షిక క్రింద ప్రచురించబడిన సింగరేణి గనుల సమ్మె వార్తలో త్రైపాక్షిక సమావేశం అనంతరం జరిగిన సంయుక్త కార్యవర్గ సమితి సమావేశానికి ఆధ్యక్షత వహించినది శ్రీ నాగభూషణరెడ్డి అని వుండాలి పొరపాటున ఏ. ఏ. టి యు. సి కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి అని పడింది.

(సంపాదకులు.)

కమ్యూనిస్టు మంత్రుల రాజీనామాల ఉపసంహరణ

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిర్ణయం

లక్నో, అక్టోబరు 26

మూలిపోవడానికి సిద్ధంగావున్న ఐక్యసంఘటన ప్రభుత్వం రక్షింపబడిందనీ, ముఖ్యమంత్రి ప్రకటన సంక్షోభాన్ని తప్పించి వేసిందని కార్యదర్శివర్గం తెలిపింది

ఇలాంటి సంక్షోభాలను యెదుర్కోవడానికి వీలుగా ప్రభుత్వంలోని అన్ని పార్టీలు సంకుచిత ప్రయోజనాలు వదలివేసి, ఎలాంటి మినహాయింపులు లేకుండా కనీస కార్యక్రమాన్ని అమలుపరచడానికి సిద్ధంగావలసిందిగా పిలుపు నిచ్చింది.

ఆహారధాన్యాల నిల్వచేయడానికి ధాన్య పేళరణ, గ్రామీణవర్గ ప్రయోజనాలు రక్షించడానికి వీలుగా యింతవరకు కాంగ్రెస్ అనుసరించిన యజమానులఅనుకూలకార్మిక విధానాన్ని మార్చడం భూమిలేని పేదలకు, పేద రైతులకు భూమి పంపిణీ చేయడం, మైనారిటీ ప్రజలను రక్షించడం లాంటి పరిష్కరించబడని సమస్యలను తీర్చడానికి సత్వరమే చర్యలు తీసుకొనవగలరని భావిస్తున్నామని కార్యదర్శివర్గం తెలిపింది.

కనీస కార్యక్రమం అమలుపరచడానికి పార్టీ కృతనిశ్చయంతో సహకరించగలదని తెలిపింది

రమేష్‌సిన్హా, బెనర్జీ ప్రభృతుల హర్షం

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభం పరిష్కారం అయినందుకు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ రమేష్‌సిన్హా పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. యమ్. బెనర్జీ హర్షం వెలిబుచ్చారు.

యస్. యస్. పి నాయకుడు శ్రీ యాదవ్ పత్రికలవారితో ప్రసంగిస్తూ భూమిపై మినహాయింపు సూత్రప్రాయంగా అంగీకరించడమే కాకుండా, దానిని అమలు పరచడానికి చర్యలు తీసుకోబడ్డాయని అన్నారు.

భూమిపైను పూర్తిగా మినహాయించడానికి చర్యలుతీసుకోబడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఒకేరోజు 12 అమెరికా విమానాల ధ్వంసం

ఉత్తర వియత్నాం వీరుల ప్రతిభ

టోక్యో, అక్టోబరు 26

పౌరనివాస ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించవచ్చిన 12 అమెరికా యుద్ధవిమానాలను నేడు ఉత్తర వియత్నాం కూల్చివేసింది.

వీరవియత్నాం యోధులు విమాన విధ్వంసక తుపాకులతో వాటిని ధ్వంసం చేశారు

మొత్తం 12 విమానాలలో 10 హానోయ్ పైన, పోతే రాత్రింగో రెంటిని కూల్చారు.

ఈ విషయాన్ని హానోయ్ రేడియో ప్రకటించింది.

హానోయ్, దాని పరిసర ప్రాంతాలపై బాంబులు వేయడానికి అమెరికా విమానాలు వచ్చాయని ప్రకటించింది.

తప్పించుకపోవడానికి ప్రయత్నించిన అమెరికా పైలెట్లను ఎట్టుకున్నారు.

అమెరికా దుష్ప్రచారాలు

అరబ్ ప్రజల గుర్తింపు

పి. టి. ఐ. విలేకరి కథనం

కైరో అక్టోబర్ 20

ఇజ్రాయిల్‌ను ఉపయోగించి ఐక్య అరబ్ రిపబ్లిక్‌ను దెబ్బతీయాలని అమెరికా చేస్తున్న దుష్ప్రచారాన్ని ఐక్య అరబ్ రిపబ్లిక్‌లోని ఉన్నత అధికారులు బాగా అర్థం చేసుకొంటున్నారని పి.టి.ఐ. విలేకరి లాబరస్ రాస్తున్నాడు.

ఇజ్రాయిల్‌ను ఉపయోగించి, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌ను దెబ్బతీసి, అధ్యక్షుడు నాజర్‌ను అరబ్ ప్రపంచాన్ని గందరగోళ పరచాలని అమెరికా సీనియర్లకు అభ్యర్థులు తీవ్ర నిరసన తెలియచేస్తున్నారని వ్రాస్తున్నారు.

ఈజిప్టు నూనె శుద్ధి కర్మాగారాలను ఇజ్రాయిల్ ధ్వంసంచేయడం, దానాలో ఇజ్రాయిల్‌ను విస్తృతంగా బలపరచడానికి అమెరికా నిరాకరిస్తూ భద్రతా సంఘంలో తీర్మానం పెట్టడంవల్ల అరబ్ ప్రపంచంలో అమెరికా వ్యతిరేక వెల్లువ ఉధృతం అవుతున్నదని గూడా యీ విలేకరి వ్రాస్తున్నాడు.

భద్రతా సంఘంలో అమెరికా తీసుకున్న వైఖరిని, పశ్చిమాసియా పరిస్థితిని వున్న కొద్దీ అవకాశాన్ని కూడా నాశనం చేసిందని ఆఫ్రో ఆసియా దౌత్య వర్గాలు తెలియజేస్తున్నాయి. అనేక అవకాశాలు. రాయితీలు, యిచ్చి ఒప్పందం చేసుకోవాలన్న తన ప్రయత్నం ఉపసంహరించుకొని అధ్యక్షుడు నాజర్ ఇకమీదట గట్టిగా నిలబడగలడని తెలుస్తున్నదనీ యిందుకు యిక్కడి వర్గాలు అందోళన చెందుతున్నాయని తన విలేకరి వ్రాస్తున్నాడు.

ఇక్కడ పర్యటిస్తున్న సోవియట్ ఉప ప్రధాని ఇజ్రాయిల్ ఇటీవల చేసిన దాడులకు తీవ్ర నిరసన తెలియచేశారని ఆయన వారాయి. ఐక్య అరబ్ రిపబ్లిక్ రక్షణ బలగాలను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని ఆయన సలహాయిచ్చినట్లు తెలియవచ్చిందని కూడా రాస్తున్నారు.

సూయజ్ కాలువ ఉత్తర ప్రాంతంలో వున్న సయీద్‌పోర్టును సోవియట్ నౌకా బలగాలు తరలిస్తున్నాయనీ, అది ఇజ్రాయిల్‌పై హెచ్చరికగా యిక్కడి పరిశీలకులు భావిస్తున్నారని యీయన వ్రాస్తున్నాడు.

జాతీయకరణకు నేను వ్యతిరేకం

పాటిల్ విస్పష్ట ప్రకటన

ఇంఫాల్, అక్టోబరు 26

బ్యాంకుల జాతీయకరణకు, సాధారణ భీమా జాతీయకరణకు తాను వ్యతిరేకమని మాజీ రైల్వే మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ వి. టి. ఐ. విలేకరికి చెప్పాడు

జాతీయం చేసిన అవన్నీ అగౌరవమైన గోతిలో ఎగవేసినట్లేనని ఆయన అన్నాడు.

బ్యాంకుల జాతీయకరణను, రాజభరణాల రద్దును వచ్చే ఎ. ఐ. సి. సి. సమావేశంలో శ్రీ పాటిల్ గట్టిగా వ్యతిరేకించనున్నారు.

ఈ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోను, పార్లమెంటు సభ్యులలోను తీవ్ర తర్జన భర్జనలు జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే.

బ్యాంకులపై సామాజిక అజమాయిషీని, రాజభరణాల రద్దును జోడించరాదని కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ విశ్వసిస్తున్నట్లు తెలుస్తున్నది.

బహిరంగంగా విలేకరులను వెల్లడించే దాకన్న పార్టీ నిర్ణయాలను అమలు జరిపేందుకు ప్రధాని, ఉప ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షునితో కూడిన త్రిసభ్య కమిటీని నియమించడం మంచిదని ఎ. ఐ. సి సి. ప్రతినిధులలోని ఒక వర్గం భావిస్తుంది.

ఇందిరాగాంధి కటక్ జిల్లా పర్యటన

భువనేశ్వర్, అక్టోబరు 26

శ్రీమతి ఇందిరాగాంధి కటక్ జిల్లాలో నవంబరు నెల 4 వ తేదీన పర్యటిస్తారు మొన్న సంభవించిన తుఫానుకు గురియైన ప్రాంతాలకు సందర్శిస్తారని ప్రభుత్వాధికారులు తెలియజేశారు.

ధాన్యసేకరణ ఆవశ్యకత

డా. గాడ్గిల్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 26

ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు డా"డి ఆర్. గాడ్గిల్ ఆల్‌ఇండియా రేడియో గోష్ఠిలో మాట్లాడుతూ దేశంలో ఆహారమండలాల రద్దు విషయంపై తమ అభిప్రాయాన్ని తెలిపారు.

దేశంమొత్తంలో 92 నుండి 95 మిలియన్ టన్నుల ఆహారం ఉత్పత్తి అవుతోంది అనిఅన్నారు. మూడుమిలియన్ టన్నులఆహార ధాన్యాలను మాత్రమే దిగుమతి చేయవలసి అవసరాలు దృష్ట్యా, దేశంలో 8 మిలియన్ టన్నుల ఆహారం సేకరించవలసి వుంటుందని తెలిపారు.

దేశంలో ఆహార మండలాలను రద్దుచేయాలన్నదే 7 నుండి 8 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా పండించాలని తెలిపారు.

గుల్బర్గా జిల్లాలో కాంగ్రెస్‌కు 2 వేల మంది రాజీనామా

ఒకశాసనసభ్యునితో సహా

గుల్బర్గా అక్టోబరు 26

గుల్బర్గాజిల్లాలోని అల్లంద్ తాలూకాకు చెందిన రెండు వేలమంది ఉత్సాహవంతులైన కాంగ్రెసు సభ్యులు కాంగ్రెసు నుండి విన్న రాజీనామాచేసి బయటకు వచ్చేశారు. అలా రాజీనామా చేసిన వారిలో శ్రీ అన్నారామ్ వీరభద్రప్ప (ఎం. ఎల్. సి.) మొహిద్ ఇస్మాయిల్ (అల్లంద్ మునిసిపాలిటీ అధ్యక్షులు). తొమ్మండుగురు ఇతర మునిసిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు, వివిధ కాంగ్రెస్ నుండిం నంహూర అధ్యక్షులు వున్నారు.

ఇక్కడ నేడు జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో శ్రీ అన్నారామ్ వీరభద్రప్ప మాట్లాడుతూ కాంగ్రెసునుండి రాజీనామాచేసినతాము కొత్తపక్షాన్ని ప్రారంభించడలో ఎవి, ఒకప్రతిపక్షంలో చేరుతామని తెలియచేశారు. ఈ విధంగా కాంగ్రెసునుండి మూడు ఉప్మూడి రాజీనామాలు ప్రక్క తాలూకాలలో గూడా త్వరలో జరగుతాయని తెలిపారు.

అల్లంద్ మునిసిపల్ కౌన్సిల్‌లో అధ్యక్షుడు, ఇతర 8 మంది కౌన్సిలర్లు రాజీనామాల మూలంగా కాంగ్రెస్ తన స్థానాన్ని కోల్పోయింది.

ఇందులో 17 మంది సభ్యులున్నారు. కాంగ్రెసు బలం 15 మంది సభ్యుల బలం ఉండేది. అయితే రాజీనామాల మూలంగా కాంగ్రెస్ బలం 5 కు తగ్గింది.

ఈ పత్రికా గోష్ఠికి కాంగ్రెసు రాజీనామాలు ఇచ్చిన వారిలో పందుమంది గూడా హాజరయ్యారు.

నెల్లూరు మున్సిపల్ ఎన్నికలు

నెల్లూరు, అక్టోబరు 26

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా శ్రీ హైదర్ సాహెబ్ ఎన్నికైనారు. ఈ ఎన్నికలు ఈరోజు ఉదయం మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగాయి. ప్రత్యర్థి శ్రీరాయుడు 11 ఓట్లురాగా శ్రీహైదర్ సాహెబ్‌కు 23 ఓట్లు వచ్చాయి.

మున్సిపల్‌కౌన్సిల్ కార్యవర్గ సభ్యులుగా యాకుబు పులా బలరామిరెడ్డి, దొంతంశెట్టి కన్నయ్య, సుంకు వెంకటేశ్వరయ్యెట్టి, బోరినాయుడు, తొట్టిలగడ్డ ఈశ్వరయ్య, పి. రామకోటయ్య, యన్. వి. కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

టూటాన్, అక్టోబరు 26

పార్లమెంటుసభ్యుల సంఘం, శ్రీశ్రీ. హనుమంతయ్య నాయకత్వాన టూటాన్ సందర్శించింది. వారం రోజుల తన పర్యటన తదుపరి కలకత్తా మీదుగా బాగడోగ్రాకు వారు చేరారు.

పత్రికావిలేకరులతో మాట్లాడుతూ శ్రీ కె. హనుమంతయ్య, టూటాన్ ప్రజలు, రాజు తమపట్ల మిక్కిలి అప్యాయత ప్రదర్శించారని తెలిపారు. టూటాన్‌కు సందర్శించిన మొదటి పార్లమెంటు బృందం ఇదే.

విశాలాంధ్ర

వైద్యాలయ నిర్మాణానికి స్వేత్లానా విరాళం

న్యూయార్క్, అక్టోబరు 26

ఉత్తర ప్రదేశ్‌లోని కొలాకంబర్ అనే గ్రామంలో ఒక వైద్యాలయం నిర్మించే నిమిత్తం 'స్వేత్లానా' విరాళం యిస్తున్నారు. ఆమె ఇటీవల ప్రచురించిన ఒక పుస్తకం మూలంగా 3 లక్షల డాలర్లు లభించినవి.

ఆ ధనంతో ఆమె దాతృత్వం ప్రారంభించారు. ఆమె భారతీయ భర్త శ్రీ బ్రిజేష్‌సింగ్ మృత వార్షికదినం సందర్భంగా ఆమె ఈ విరాళం ఇస్తున్నారు.

EDUCATIONAL

Revenue Test part 1& Criminal Judicial Tests (Andhra pradesh) Questions / Answers - Available.

Apply.
Account Test Institute,
Madras-8.

టెండరు ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా, ద్వారపూడి గ్రామ పంచాయితీఏరియాలో రు.10 720/- విలువచేయు రోడ్డు పనులు వగైరా చేయుటకు రిజిష్టర్డు కంట

గేదెలు పోయినవి

26—10—67 రాత్రి 2 గేదెలను ఎవరో తోలుకపోయారు. ఒకటి బోడితల. ఎరుపు. రెండవది గిన్నె తల. ఒక నెలరోజులలో తిరుగు వచ్చే పక్షి. గోధుమవన్నెగా వున్నది. మాకు అప్పగించినవారికి 100 రూపాయలు బహుమతి ఇవ్వగలము

కన్నెగంటి పెదబసవయ్య.
రేవేంద్రపాడు.
తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా.

క్రొత్తది!
టినోపాల్
యొక్క
మితవ్యయ ప్యాక్

"కాస్త్రికి పరిపోయే పొట్లములో",
"ఇకనుంచి ప్యాక్‌లో కూడ లభిస్తోంది.
సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్
తీసుకోండి" గైగి లిమిటెడ్, బొంబాయి-1.

Agt 31/67 TL

మిశ్రా ఫైనల్స్‌లో ప్రవేశం

ఆసియా జూనియర్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో

కౌలాలంపూర్, అక్టోబరు 26

ఇక్కడ జరుగుతున్న ఆసియా జూనియర్ టెన్నిస్ పోటీలో గౌరవ్ మిశ్రా (17 సింగిల్స్-ఫైనల్స్‌కు చేరుకున్నాడు. సోదర భారతీయుడు, విజయ అమృతరాజ్‌ను 4.6.6 3 6.3, తో ఓడించి మిశ్రా గెలుపొందాడు

ఆనంద్ అమృతరాజ్, గౌరవ మిశ్రాలు డబుల్స్‌లో సింగపూర్‌కు చెందిన సమాజకీర్ వాసలజైలను 6.0.6-2 లతో ఓడించి సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో జోతిఉల్దూర్ (ఇండోనేషియా) హాంగ్‌కాంగ్‌కు చెందిన త్సాయికామ్‌చుంగ్‌ను 6-1.6.1 తో ఓడించారు. భారత్‌కు చెందిన అమృతరాజ్ ఆనంద్ రేపు ఉల్లూర్‌తో సెమీ ఫైనల్స్ ఆడతారు.

నేడు జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో విజయ అమృతరాజ్ ఫిలిప్పైన్ ఆటగాడు ఆస్టిరోను మిశ్రా ఇండోనేషియాకు చెందిన సోనోను ఆనంద్ అమృతరాజ్ థాయిలాండ్ క్రీడాకారుడు సవా సిగ్గూపోను ఓడించారు.

విజయవాడ జూనియర్ క్రికెట్ బహుమతి ప్రదానం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 27

విజయవాడ గాంధీనగర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన జూనియర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నిన్న సాయంత్రం ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో బహుమతి ప్రదానోత్సవం జరిగింది.

ఈ పోటీలు ఈనెల 5 నుండి 15 వ తేదీ వరకు రామయ్య స్మారక ట్రోఫీకై జరిగిన విషయం పాఠకులకు విదితమే.

సమావేశానికి ఆంధ్ర క్రికెట్ సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. ఎస్. ఆర్. వంతులు అధ్యక్షత వహించారు.

శ్రీ కె కృష్ణమూర్తి (ఆదాయ పన్ను అసిస్టెంట్ ఇన్‌స్పెక్టింగ్ కమిషనర్) బహుమతి ప్రదానం చేశారు.

గుంటూరుకు చెందిన ఎట్టాబియోం క్రికెట్ క్లబ్ రామయ్య స్మారక ట్రోఫీని పొందింది.

విజయవాడకు చెందిన బిజ్జీ క్రికెట్‌క్లబ్ రన్నర్స్ బహుమతి పొందారు.

ఇతర బహుమతులను ఉత్తమ బ్యాట్స్‌మన్ (గవర్నర్‌కప్) కె. విజయకుమార్ (బిజ్జీ) ఉత్తమబౌలర్ జి. రవీంద్రకుమార్ (బిజ్జీ) ఉత్తమ ఆల్‌రౌండర్ వెంకటేశ్వరరావు (యంగ్‌స్టర్స్) ఉత్తమ ఫీల్డర్ రామప్రసాద్ (లాల్) వికెట్‌కీపర్ కమ్‌బాటింగ్ నాగేశ్వరరావు (యంగ్‌స్టర్స్) ఒక ఇన్నింగ్స్‌లో అతి ఎక్కువ వికెట్లు (7) తీసుకున్నందుకు ఎల్లారావు (లాల్) తక్కువ బాటింగ్ చేసినందుకు బాలసుబ్రమణ్యం (లాల్) వృద్వీరాజ్, రవీంద్రనాథ్ (యంగ్‌స్టర్స్) ప్రసాద్ (బిజ్జీ)లకు ఆ క్రౌండ్ నిర్వహణకు కాటేశ్వరాధారి (బిజ్జీ) తక్కువ బౌలింగ్‌కు కోటేశ్వరరావు (నెహ్రూ స్టార్క) నాగేంద్ర (రైజింగ్ స్టార్) ప్రసాద్ (పెండ్స్)లకు బహుమతులు లభించాయి.

గాంధీనగర్ క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ వై. వి. సుబ్రమణ్యం అతిథులను ఆహ్వానించారు.

ఆంధ్రప్రదేశ్ క్రీడా సమితి బృహత్ప్రణాళిక

క్రీడాభివృద్ధికై లక్షరూపాయలు మంజూరు

హైదరాబాద్, అక్టోబరు 26

రాష్ట్రంలోని పల్లెలలోను, పట్టణాలలోను ప్రజలకు ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు క్రీడలలో ఆసక్తిని, ప్రావీణ్యతను అభివృద్ధిపరచే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ క్రీడా సమితివారు 1 లక్ష రూపాయలు మంజూరు చేశారు. రాష్ట్రంలోని 20 జిల్లాలలోను ఈ పథకం సమానంగా వర్తింపజేయబడుతుంది. ఈ విషయాన్ని ఇటీవల ఇక్కడ జరిగిన సభలో తెలియపర్చారు.

తాలూకాలు, బ్లాకులు, జిల్లాలవారీగా, క్రీడా పోటీలు నవంబరు 7 నుండి డిసెంబరు 7 వరకు నిర్వహింపబడతాయి. తరువాత మండల పోటీలు ఏలూరు, నెల్లూరు, కడప, కరీంనగర్, సంగారెడ్డిలో డిసెంబరు 10 నుండి 20 వరకు జరుగుతాయి. జనవరి 1968 లో హైదరాబాద్‌లో పోటీలు ముగుస్తాయి. ఎథిలిక్స్, మార్షల్ ఆర్ట్స్, ఫుట్‌బాల్, హాకీ, వాలీబాల్, కబడ్డీ, బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, రెస్లింగ్, టెన్నికోయిట్, కొకోలలో కూడా పోటీలు జరుగుతాయి

1968-69 లో విశాఖపట్నం, వరంగల్, అనంతపూర్‌లలోకూడా నూతన క్రీడా కేంద్రాలను ఏర్పరచాలని క్రీడా సమితి నిశ్చయించుకున్నది.

దులీప్ ట్రోఫీ ఫైనల్స్‌పై రేడియో వ్యాఖ్య

బొంబాయి, అక్టోబరు 26

అక్టోబరు 28, 29, 30, 31 తేదీలలో దక్షిణ, పశ్చిమ మండలాల మధ్య జరిగే దులీప్ ట్రోఫీ ఫైనల్ పోటీ సందర్భంగా బొంబాయి రేడియోవారు కామెంటరీ ప్రసారం చేస్తారు.

విజయ్ మర్చంట్, వెల్కార్, రాజు భరత్ సురేష్ సరయ్యా ప్రేమ్‌నారాయణ్‌లు చేసే కామెంటరీని 28, 29, 30, 31 తేదీలలో 10.25 నుండి 12 వరకు, మరలా 2.30 నుండి 5.05 వరకు, 29 వ తేదీన 2.30 నుండి 5.05 వరకు బొంబాయి 'ఎ' నుండి ప్రసారం చేయబడతాయి.

ఏలూరు క్రీడావేత్త శ్రీ ప్రసాద్ మృతి

ఏలూరు, అక్టోబరు 27

శ్రీరామా క్రికెట్ క్లబ్ అధ్యక్షులు ఆంధ్రా క్రికెట్ సంఘం ఉపాధ్యక్షులు అయిన

బి.ఎస్.వి. ప్రసాద్ అక్టోబరు 24వ తేదీ మంగళవారం నాడు ఏలూరులో మరణించారు. ఆయన ఉత్సాహవంతుడైన క్రీడాభిలాషి

ప్రసాద్ కీ. శే. రామా రావు వర ప్రసాదరాయలు (ముందార్ ఎస్. ఇ. వెల్లూరు ఎస్టేట్) కుమారుడు. కీ. శే. ఎమ్. బాలయ్య (మద్రాసు) మనుమడు. శ్రీ ప్రసాద్‌కు తల్లి, భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన వయస్సు 27 సంవత్సరాలు మాత్రమే.

డేవిస్ సెమీ ఫైనల్స్‌కు భారత్ జట్టు పయనం

మద్రాసు, అక్టోబరు 26

అంతర్ మండల డేవిస్ కప్ సెమీ ఫైనల్స్‌లో దక్షిణ ఫ్రికాతో ఆడటానికై భారత జట్టు బార్సెలోనా వెళ్ళనున్నది ఈ పోటీలు నవంబరు 10, 11, 12 తేదీలలో జరుగుతాయి భారత జట్టు కెప్టెన్ రామనాథన్ కృష్ణన్ ఈజట్టు శనివారం రాత్రి ఢిల్లీనుండి బయలుదేరుతుంది

ప్రధాన మంత్రిపై పెకింగ్ రేడియో అక్కసు

న్యూఢిల్లీ, అక్టోబరు 26

చైనా పెత్తనం పన్నే ఉద్దేశంతోప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తూర్పు యూరప్ దేశాలు పర్యటించిందని పెకింగ్ రేడియో ఆరోపించింది.

పశ్చిమాసియా సమస్య పరిష్కారం, వియత్నాం యుద్ధం పై శ్రీమతి ఇందిరాగాంధి బ్రూస్లా అమెరికాతో రిపబ్లిక్ రష్యాతో కుమ్మక్కై ఆరోపణలకు విరుద్ధంగా ప్రజలకు అన్యాయం చేయుటకు పూనుకుందని పెకింగ్ రేడియో ఆరోపించింది.

శ్రీ అన్నాదురైకు సేఠ్ గోవిందదాస్ లేఖ

హిందీ భాషా సమస్యపై

మద్రాసు, అక్టోబరు 25

సేఠ్ గోవిందదాస్ నుండి ఒక ఉత్తరం తనకు అందిందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఒక పత్రికా గోష్ఠిలో తెలియజేశారు. హిందీ భాషపై తనవిధానాన్ని గోవిందదాసు తీవ్రంగా విమర్శించారని తెలిగాడు. శ్రీ గోవిందదాస్ తాను వ్రాసిన హిందీ లేఖకో ఇంగ్లీషు అనువాదాన్ని జతపరిచారు. లేఖను జవాబు ఇవ్వదలచుకున్నటుగా ముఖ్యమంత్రి తెలిపారు.

రెడ్‌క్రాస్ సంస్థ ప్రశంస

పంజాబ్ గవర్నర్‌చే

చండీఘర్, అక్టోబరు 26

నేడు యిక్కడ మూడు రోజులపాటు జరుగబోవు అఖిలభారత రెడ్‌క్రాస్ సంస్థకు పంజాబ్ గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు.

గవర్నర్ తన ప్రారంభోత్సవ ఉపన్యాసంలో రెడ్‌క్రాస్ సంస్థ ప్రత్యేకంగా జాతి, రంగు, మతవిభేదాలను అతీతంగా వుండి మానవసేవయే తన ధ్యేయంగా పాటిస్తోందని పొగిడారు.

భూస్వాధీన చట్టం సమీక్షకు కమిటీ నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

1894 నాటి భూ స్వాధీన చట్టం అమలు జరుగుతున్న తీరును సమీక్షించేందుకు, దాని మెరుగుదలకు సూచనలు చేసేందుకు ప్రస్తుతం 26 మంది సభ్యులుగల ఉన్నతాధికార సంఘం పనిచేస్తున్నది.

ఈ కమిటీకి అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. యన్. ముల్లా అధ్యక్షులు. ఆధునిక పరిస్థితుల కనుగుణ్యంగా చట్టాన్ని సరియైన మార్గంలోనికి తేవడమనేది ఈ సమీక్ష ప్రయోజనమని శ్రీ ముల్లా నేడిక్కడ చెప్పారు.

ఈ కమిటీలో వివిధ రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యులు, అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు వున్నారు.

ఈఉన్నతాధికార కమిటీ రూపొందించిన ప్రశ్నావళి నొకదానిని ఇందులకు 4 వేల మందికి పైగా వ్యక్తులకు, అధికార, అనధికార సంస్థలకు పంపబడినదని శ్రీ ముల్లా చెప్పారు. ఈ ప్రశ్నావళిని ఎవరు కోరినా ఉచితంగా పంపబడుతుంది. ప్రశ్నావళి కావలసినవారు "1894 భూ స్వాధీన చట్ట పరిశీలన కమిటీ కార్యదర్శి, ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ కృషిభవన్, న్యూఢిల్లీకి రాయాలి.

ప్రశ్నావళికి సమాధానాలను నవంబరు 15 లోపు పంపాలి. అయితే ఆలస్యంగా అందేవాటినికూడా పరిశీలిస్తారు. ఈ కమిటీ నివేదికను 1968 మార్చి 31 లోపు సమర్పించాలి.

మద్రాసు రాష్ట్రంకి బెల్లం ఎగుమతిపై నిషేధం

నవంబరు 2 న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, అక్టోబరు 26

రాష్ట్రంనుండి బెల్లం ఎగుమతిని నిషేధించేందుకు అనుమతించవలసిందిగా మద్రాస్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనపై నవంబరు 25 జరిగే మంత్రి వర్గ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుందని భావించబడుతుంది.

ఈ విషయమై కేంద్రం నుండి తమకు పెరి గాం అందిందని రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ కె. వి. మతెజగన్ నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

ఈరోజు బెల్లం రవాణాను క్రమబద్ధం చేసేందుకు, ధరలను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు

టోక్యోకు శ్రీభగత్

న్యూఢిల్లీ, అక్టోబరు 26

జపాన్ మాజీ ప్రధాని యోషిదా కర్మ సందర్భంగా భారత ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం వహించేందుకు రక్షణశాఖకు చెందిన మంత్రి శ్రీ వి. ఆర్. భగత్‌ను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నియమించారు.

శ్రీ భగత్ అక్టోబరు 30 న టోక్యోకు బయలుదేరుతారు. కర్మ 31 న జరుగుంది.

బొంబాయిలో నౌక దగ్ధం

బొంబాయి, అక్టోబరు 26

బొంబాయి రేవులోని జంబీర నౌక స్టోర్ రూమ్‌లో జ్వాలలు చెలరేగినవి. అయితే ఒక అరగంటలో అగ్నిమాపక దళంవారు మంటలను అదుపులోకి తీసుకొనగల్గారు.

ఈలోగానే కొన్ని రంగులు, తాడు ఇతర వస్తువులు అగ్నికి ఆహుతి అయినవి నష్టం వివరాలు తేలలేదు ప్రమాదకారణం దర్యాప్తులో నున్నదని అగ్నిమాపకవర్గాల ద్వారా తెలుస్తోంది.

వ్యవసాయరంగంలో భారత్ ప్రగతి

ప్రణాళికా సంఘ సభ్యుని ప్రకటన

మాంట్రియల్ (కెనడా), అక్టోబరు 26

భారత ప్రణాళికాసంఘ సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ మొన్న ఇక్కడ భారత పెవిలియన్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భారత్ వ్యవసాయరంగంలో గొప్ప ప్రగతి సాధించిందన్నారు. మంచి జలాధారాలు, సంపన్నపెట్టు ఉపయోగించడం వల్ల ఋతుపవనాలపై ఆధారపడవలసిన అవసరం భారత్‌కు ఇప్పుడు లేదన్నారు.

భారత్‌తో చైనా, పాకిస్తాన్ యుద్ధాలు వెనువెంటనే సంభవించినందుకు తీవ్రమైన కరువువల్ల దేశం విపరీత వ్యయంచేయవలసి వచ్చిందని తెలిపారు.

ఇరాన్ రాజు పట్టాభిషేకం

టెహరాన్, అక్టోబరు 26

మహమ్మద్ రెజా పహల్వీ నేడు ఇరాన్ చక్రవర్తిగా పట్టాభిషేకోత్సవం జరుపుకొన్నారు.

పాత నాయకుల పదవీ విరమణ

ఏ. ఐ. సి. సి. కి ప్రతిపాదన

బెంగుళూరు, అక్టోబరు 25

పది సంవత్సరాలు అధికారంలో వున్న కాంగ్రెసు సభ్యులు అధికారం నుండి తొలగిపోవాలని శ్రీ సి. ఎన్ రావ్‌థోర్ ప్రవేశపెట్టిన తీర్మానంలోనున్న ఎ.ఐ.సి.సి. సమావేశంలో చర్చకు వస్తుంది.

అధిష్ఠానవర్గంనుండి జిల్లాపరకు పాత నాయకత్వాన్ని తొలగించడం ఎంతైనా అవసరమైందని శ్రీ రావ్‌థోర్ ఒకపత్రికా ప్రకటన చేశారు. ప్రస్తుత సంక్షోభానికి పాత నాయకత్వమే కారణమన్నారు.

శాంతి సంఘానికి నాగాలాండ్ ప్రభుత్వం ఫిర్యాదు

ఇంఫాల్, అక్టోబరు 25

అజ్ఞాత నాగాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని నాగాలాండ్ ప్రభుత్వం శాంతి పర్యవేక్షణ సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది.

కిడియాలో నిర్మిస్తున్న సైనిక కేంద్ర నిర్మాణాన్ని విరమించుకోవలసిందిగా అజ్ఞాత నాగులకు శాంతి సంఘం తెల్పుతోంది.

బెంగుళూరులో జాతీయ కార్మిక కమిషన్ విచారణ సమాప్తి

బెంగుళూరు, అక్టోబరు 25

గజేంద్ర గడ్కర్ అధ్యక్షతన జాతీయ కార్మిక కమిషన్ తన విచారణను పూర్తి చేసింది. ఈ కమిషన్ నేటి ఉదయం, ప్రభుత్వం యాజమాన్యంలో ఉన్న వివిధ కర్మాగారాలను సందర్శించింది. దీనితర్వాత కార్మిక మంత్రితో చర్చలు జరిపారు.

విమానంలో నాగపూర్‌కు శ్రీ చవాన్ పయనం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

నాగపూర్ ఐ. ఎ. సి. విమానం ఇంజను పక్షంగా పనిచేయనందుకు నేడు తిరిగి పాలం విమానాశ్రయంలో దిగింది. ఇందులో కేంద్ర హోంమంత్రి శ్రీ చవాన్ వున్నారు. ప్రత్యేకవిమానంలో శ్రీ చవాన్ నాగపూర్‌కు వెళ్ళారు.

సాహిత్యగోష్ఠి

అక్టోబరు 28 వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు విజయవాడ విశాలాంధ్ర ప్రచురణాలయంలో జరిగే సాహిత్యగోష్ఠి కార్యక్రమంలో శ్రీ బీరెడ్డి లక్ష్మణరావుగారు "సాధన" అనే కొత్త నాటకాన్ని తమవి వినిపిస్తారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం?

భుట్టో ఆశాంక్ష

న్యూఢిల్లీ, అక్టోబరు 26

పాకిస్తాన్ రాజ్యాంగాన్ని పరిపక్వతత్వంగా మార్చాలని పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి భుట్టో తన అభిలాషను వ్యక్తపరిచారు.

కరాచీలో జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో భుట్టో ప్రారంభించే ప్రతిపక్షం అన్ని ఇతర ప్రతిపక్షాలలాగే ప్రస్తుత పాకిస్తాన్ రాజ్యాంగాన్ని రద్దు చ్యాలనీ కోరకుండా అన్న ప్రశ్నకు సమాధానంగా ప్రజా ప్రభుత్వ పార్లమెంటరీ విధానానికి అనుగుణ్యంగా మార్చాలని తమ పక్షం అభిలషిస్తుందని భుట్టో అన్నారు.

ప్రస్తుత రాజ్యాంగాన్ని ఏర్పరచిన తరుణంలో భుట్టో అయూబ్‌ఖాన్ మంత్రివర్గంలోనే ఉన్నారు అయితే ఆ మంత్రివర్గం నుండి రాజీనామా చేసి బయటకువచ్చిన అనంతరం పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని కంకణం కట్టుకొని ప్రతిపక్షం ఏర్పాటు చేస్తున్నాడు.

ధాన్య సేకరణకు అదనపు పోలీసు

జోతేదార్ల, కర్షకుల ఘర్షణ తగ్గింపుకు చర్య

కలకత్తా, అక్టోబరు 26

రాబోయే పంటకాలంలో బెంగాల్ ప్రభుత్వం కేంద్రంనుండి అదనపు పోలీసు సహాయాన్ని కోరుతుందని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ మంత్రి మండలి తదితర పోలీసు అధికారులు జరిపిన చర్చలలో ప్రస్తావించారు.

ప్రభుత్వం అమలులో పెద్దదలుకున్న ధాన్యసేకరణ విధానాన్ని విజయవంతం చేయుటకు అదనపు పోలీసు బలం అవసరమ్ముంటుందని సమావేశం అభిప్రాయపడింది. రాజకీయ పార్టీల సహకారం కూడా మిక్కిలి అవసరమని తెలియజేశారు.

జోతేదార్ల వ్యవసాయదార్ల మధ్య తగవులను తగ్గించుటకు తగిన ఏర్పాట్లు జరిగినవని శ్రీ ముఖర్జీ తెలియజేశారు. తమ సహచర శ్రీ ముఖర్జీ పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం జరిపారు.

నేడే మ్యాట్నీతో ప్రారంభం
నవరంగ్ - విజయవాడ
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆటకూడా కలదు
ఏజంట్ ఎఫ్. ఎక్స్ 18 అబ్బురపర్చే సాహసాన్ని ధ్వంసంచేసే సన్నివేశాలను చూసినపుడు మీకు కలిగే భయ విస్మయ విభ్రాంతులను అదుపులో పెట్టుకోవాలంటే మీ సీట్లకు పటకాలు బిగించుకుని మరీ చూడండి.

గూఢచారిని మించిన గూఢచారి

(ఈస్ట్‌మన్ కలర్)
— పూర్ణాప్రొడక్షన్స్ రిలీజ్

మీరు విశాఖపట్టణమునకు విచ్చేసి నపుడు ఆధునిక వసతులు కలిగిన "హోటల్ పూర్ణా"కు దయచేయండి.

టెండరు నోటీసు

మండపేట మునిసిపాలిటీ

1967-68 సంవత్సరమునకు యీ దిగువ ఉదహరించిన వస్తువులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు మునిసిపల్ ఆఫీసులో శ్రీ వి. బి. రావుగారి వద్ద పొందిన మరియొక ఉద్యోగిచేగాని 15—11—1967 వ తేదీ సాయంకాలం గం॥ 4.00 వరకు తీసుకొనబడును. సదరు టెండర్లు ఆ రోజున సాయంత్రము గం॥ 4.30 లకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పని చేయుకాలమందు ఆఫీసు నుండి పొందవచ్చును.

షెడ్యూలు

వరుస నెంబరు	పని పేరు	పెండరు డిపాజిట్టు
1.	1967-68 సంవత్సరం మునిసిపల్ టాక్సులకు ఆయిల్ వగైరా సప్లయి చేయుట	రూ. 100.00
2.	1967-68 సంవత్సరం ఎ. డి. వి. బండ్లకు బాల్‌బేరింగులు సప్లయి చేయుట	రూ. 40.00

[సం] యల్. వెంకటేశ్వరరావు,
సెక్రటరీ.
మండపేట మునిసిపాలిటీ,
26—11—1967

R. O. C. No. Adv. 49/EE/67 Dt. 23—10—67

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పనులకు రిజిష్టరు కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతివారిచే కోరబడుచున్నవి. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతివారికి 15.11.67 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు లేదా అరోపుగారి చేరునట్లు పంపబడియును. టెండరు డాక్యుమెంట్లు, వాటి ఖరీదు స్పేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఆంధ్రబ్యాంకు లిమిటెడ్‌లో చెల్లించి తలారు పంపి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి వారినుండి టెండర్లు తీసుకొనుటకు అర్హత లేకపోవు ఆఫీసు పనిచేయు ఏరోజునైనా పొందవచ్చును. ఏ కారణము చూపకయే ఏ టెండరునైనా ఆమోదించుట లేదా నిరాకరించు అధికారము టెండర్లకు అధికారులకు కలదు.

వరుస నెంబరు	పని పేరు	పని విలువ రూ.	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు రూ.	పని పూర్తి చేయు కాలము	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు
1.	టి. ఆర్. నెం. 118 తిరుమల, అంజినాద్రి నగర్‌లో కాటేజీ నెం. 165 నిర్మాణం చేయుట	19,000.00	475.00	6 నెలలు	రూ 5.00
2.	టి. ఆర్. నెం. 119 శ్రీకాళహస్తి జిల్లాలోని అరవవల్లి వద్ద టి. టి. డి. సత్రము నిర్మాణము చేయుట	81,300.00	2 050.00	1 సంవత్సరం	10.00
3.	టి ఆర్. నెం. 120 తిరుపతి నూనె వద్ద (మిగిలిన పని) రోడ్డు మెటలింగ్, అస్ఫాల్టింగ్, మరియు కాంక్రీటింగ్ చేయుట	38,000.00	950.00	3 మాసాలు	5.00
4.	టి. ఆర్. నెం. 121 శ్రీవారి మెట్లరోడ్ వద్ద నక్కలవంక దగ్గర బిడ్డి నిర్మాణము చేయుట	30 000.00	750.00	4 మాసాలు	5.00
5	టి. ఆర్. నెం. 122 బెంగుళూరులోని గాయత్రీదేవిపార్కు ఎక్స్‌టెన్షన్‌వద్ద టి. టి. డి. స్థలములకు ఆర్సుమెంటల్ కాంపౌండ్‌గోడ నిర్మాణము చేయుట.	22 500.00	560.00	3 మాసాలు	5.00

[సం.] యన్. చంద్రరాజు
పర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

రైతుని ప్రేమించిన లేడీ డాక్టర్!
నన్ను కవిత అంటారు! డాక్టర్ డిగ్రీ సంపాదించాను! డాక్టర్లంతా బస్తీల్లో వుంటే పల్లెప్రజలు ఏం కావాలి? అందుకని పల్లెలకు వెళ్లేను! ఆ అందమయిన పల్లెల్లో మంచిమనసుగల భారత్ అనేరైతుని ప్రేమించేను! కాని భారత్ అనుకోకుండా ఫైన్ఆర్టులో చేరిపోయాడు! ఇప్పుడు నేనేం చెయ్యాలి?

ఉపకార
ఈ చిత్రపు మకలర్
చిత్రం చూసి మీరే చెప్పండి!
ఈ త్రివర్ణరమణీయాంతిలో!



విశాలాంధ్ర విద్యాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాటగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: పీటకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4.